# యువతకు సమాధానం ఇవ్వాల్సిలిందే

**– బీజేపీ యువమోర్చ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ నరేందర్ సాగర్**

మక్తల్, ఆగస్టు 29(తీన్మార్ న్యూస్): రాష్ట్రములో బిఆర్ఎస్ ప్రభుత్వానికి హైకోర్ట్ మొట్టికాయలు వేస్తున్నా. నిర్లక్ష్యం వీడటం లేదని బీజేపీ యువ మోర్చా రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ మక్తల్ నరేందర్ సాగర్ పేర్కొన్నారు. ఇటీవల బిఆర్ఎస్ ఎమ్మెల్యే ల అనర్హత అంశం, గ్రూప్ 1 విచారణ సందర్భంగా రాష్ట్ర సర్వోత్తమ న్యాయ స్థానం రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టింది. పక్కనే ఉన్న ఏపీ ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు గ్రూప్ 1 నిర్వహించి నియామకాలు చేసింది. చిత్తశుద్ధి లేని సీఎం కెసిఆర్ హయాం లో ఒక్క గ్రూప్ 1 రిక్రిట్మెంట్ చేయక పోవడం దారుణం. విద్య వైద్యం పై నిర్లక్ష్యం చేస్తున్న బిఆర్ఎస్ కు పరాభావం తప్పదు. యువతను నిర్లక్ష్యం చేస్తే రాష్ట్ర భవిత మీద తీవ్ర ప్రభావం చూపనుంది. నిరుద్యోగ యువతకు తొమ్మిదేళ్లలో ఒక్క పథకం అమలు చేయలేక పోయారు. ఇది ముమ్మాటికి సీఎం కెసిఆర్ విఫల్యమే. ధనిక రాష్ట్రం లో యువతకు ఉపాధి అవకాశలు కల్పించాలి. ఇప్పటికినా సీఎం స్పందించాలి. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం. అని ఓ ప్రకటన లో పేర్కొన్నారు.

# భూమిని కబ్జా చేస్తున్న వారిపై పిర్యాదు

**– కేసు నమోదు చేసిన పోలీసులు**

పెబ్బేరు,ఆగస్టు 29(తీన్మార్ న్యూస్): తప్పుడు కాగితాలు సృష్టించి తప్పుడు ప్రొసీడింగ్స్ ద్వారా ఏలాంటి ఆధారాలు లేకుండా సర్వే నంబర్ 455,450 లో మిగతా భాగస్తుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని పట్టా అమలు చేసుకున్నట్లు ఇతరులను నమ్మించి 7.20 ఎకరాలలో అక్రమ లే అవుట్ వేయడం జరిగిందని అక్రమంగా మా భూమిని కబ్జా చేసుకుంటున్నారని పెబ్బేరు పట్టణానికి చెందిన నరసింహ్మా రెడ్డి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు విలేఖరులకు మంగళవారం తెలిపారు. వివరాల్లోకి వెళితే పెబ్బేరు పట్టణానికి చెందిన రైతు నరసింహారెడ్డి పెబ్బేరు పోలీస్ స్టేషన్లో చేసిన ఫిర్యాదు మేరకు పెబ్బేరు మునిసిపాలిటి పరిధిలోని సర్వే నంబర్ 455 మరియు 456 లో డాక్యుమెంట్స్ టాంపరింగ్ చేసి అక్రమంగా వెంచర్ వేసిన గోనెల నరేష్ కుమార్ తండ్రి గోనెల ఎల్లయ్య పై క్రిమినల్ కేసులు నమోదు చేయటం జరిగిందని ఆయన తెలిపారు. అంతే కాకుండా ఇట్టి వెంచర్ లో అక్రమంగా ప్లాట్స్ కొనుగోలు చేసి సదరు రైతు భూమిని కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్న రాజా గౌడ్, మధు సూదన్ గౌడ్,వి ష్ణు వర్ధన్ గౌడ్, మరియు గొనెల ఎల్లయ్య పై కేసులు నమోదు చేయటం జరిగిందని తెలిపారు.

# దివ్యాంగులకు పెన్షన్ ప్రొసీడింగ్ కాఫీలు అందజేసిన ఎమ్మెల్యే



మక్తల్, ఆగస్టు 29(తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణ 758 మంది దివ్యాంగ లబ్ధిదారులకు రూ..3016/- నుండి రూ..4016/- లకు పెంచిన శుభ సందర్బంగా నేడు ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఆత్మకూరు పట్టణ మరియు మండల పరిధిలోని దివ్యాంగులైన 758 పెన్షన్ దారులకు ఉత్తర్వుల పత్రాల్ని అందజేసిన మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మరియు దివంగత సాయిచంద్ సతీమణి తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్ రజిని సాయిచంద్ లు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 5లక్షల 11 వేల 656 దివ్యాంగులకు లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ నెల నుంచి పెంపు అమల్లోకి వచ్చిందని తెలిపారు. దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భరోసా ను కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కెసిఆర్ దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపాలిటీ మరియు మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఆశా కార్యకర్తల ధర్నా




కూసుమంచి, ఆగస్ట్ 29(తీన్మార్ న్యూస్): ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18,000/- ఇవ్వాలని తెలంగాణ ఆశా కార్యకర్త యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం రోజు పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ కూసుమంచి దగ్గర ధర్నా నిర్వహించి ఎమ్మెల్యే పి ఆర్ ఓ కు వినతి పత్రాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళ పల్లి మోహన్ రావు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు 2006 నుండి ప్రజారోగ్యాన్ని రక్షించడంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు చేయడంలో ప్రజల్లో ఆరోగ్య విషయాలలో అవగాహన కల్పించడంలో వైరస్ లాంటి జబ్బులు రాకుండా కాపాడటంలో ప్రముఖ పాత్ర నిర్వహిస్తున్నారని వారికి వేతన మాత్రం సరిపోనివ్వడం లేదని విమర్శించారు. కరోనా ఒకటి రెండు మూడు దశలలో ఆశాల పాత్ర చాలా కీలకమైందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

ఆశాల ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజానీకులకి సేవలు అందించారని అన్నారు.

ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ప్రమాద బీమా 20 లక్షలు కల్పించాలని సౌకర్యం కల్పించాలని అర్హత ఉన్న ఆశ కార్యకర్తలకు సెకండ్ ఏఎన్ఎం లుగా పదోన్నతి కల్పించాలని రాజకీయ వేధింపులు అరికట్టాలని అదనపు పనికి అదనపు భారతదేశం ఇవ్వాలని ఇన్చార్జ్ బాధ్యతలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వసపొంగు వీరన్న ఆశ వర్కర్ మండల అధ్యక్ష కార్యదర్శులు బి.మల్లీశ్వరి, బి.జ్యోతి, జిల్లా నాయకులు టి.భాగ్యమ్మ, మండల నాయకులు నాగమణి, పుష్ప, శరబమ్మ, ఉమాదేవి, సుజాత, ఉష, సావిత్రి, ప్రమీల, నీలిమ, తిరపమ్మ, భారతి, విజయలక్ష్మి, సుజాత, మమత, తదితరులు పాల్గొన్నారు.

# కుల వృత్తులకు ఆర్థిక భరోసా

**– ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



ఆలేరు, ఆగస్టు 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం కుల వృత్తులకు ఆర్థిక భరోసానిస్తూ బీసీల్లోని చేతి వృత్తిదారుల ప్రగతికి ప్రోత్సహిస్తూ అందులో భాగంగా వారి పురభివృద్ధికి లక్ష రూపాయల సాయం అందిస్తున్నదని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని వైఎస్ గార్డెన్ లో నియోజకవర్గ వ్యాప్తంగా 300 మందికి మంజూరైన మూడు కోట్ల చెక్కులను ఆమె లబ్ధిదారులకు అందజేశారు. సందర్భంగా మాట్లాడుతూ

ఇది నిరంతర ప్రక్రియ అని విడతల వారీగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఆలేరు తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య,

వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి, వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పీటిసిలు, సర్పంచులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెలను పంపిణీ చేసిన ఎంపీపీ శ్రీనివాస్ నాయక్



కూసుమంచి, ఆగస్ట్ 29(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు.

కూసుమంచి మండలం, జుజ్జుల రావుపేట గ్రామానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు కూసుమంచి మండల ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ 2వ విడత గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమల కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి కోసం మన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మందడి వెంకటపద్మ రెడ్డి పాల్గొన్నారు.

# రాఖీ పండుగ సందర్భంగా టీఎస్ ఆర్టీసి ప్రయాణికులకు గొప్ప సువర్ణ అవకాశం




నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఆగష్టు 29(తీన్మార్ న్యూస్): నారాయణపేట డిపో సమస్త ప్రయాణికులందరికీ, రాఖీ పండుగ సందర్భంగా శుభవార్త తెలిపింది. రాబోయే రాఖీ పండుగ సందర్భంగా నారాయణ పేట నుండి మహబూబ్ నగర్ మరియు హైదరాబాద్ కు ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 4 వరకు ప్రత్యేక బస్సులు నడుపబడను. ప్రయాణికులు ఈ సదా అవకాశాన్ని ఉపయోగించు కోగలరు. అలాగే ఆగస్టు 30న మరియు 31వ తేదిలలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే సోదరీమణులు వారి వారి టిక్కెట్ల వెనక వారి పేరు, ఊరి పేరు, మరియు ఫోన్ నెంబర్ రాసి నారాయణపేట బస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన లక్కీ డ్రా బాక్స్ లో టికెట్టు వేయగలరు. అలాగే లక్కీ డ్రాలో ఎంపిక చేసిన మొదటి ముగ్గురు సోదరీమణులకు ప్రత్యేక బహుమతి ప్రధానం చేయబడును గమనిక ఆగస్టు 29 నుండి సెప్టెంబర్ 1 వరకు T9, 30 మరియు 60 టికెట్స్ బస్సులో అమ్మబడవు. కావున ప్రయాణికులు సహకరించాల్సిందిగా కోరుతున్నాము. డిపో మేనేజర్ మరియు సిబ్బంది.

# టీజేయు ఆధ్వర్యంలో విలేఖరి కుర్షిద్ పాషా జన్మదిన వేడుకలు



ఆలేరు టౌన్, ఆగష్టు 29(తీన్మార్ న్యూస్): ఆలేరు రహదారి బంగ్లాలో పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, ఆంధ్రజ్యోతి విలేఖరి, ఆలేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,ప్రేమ సేవా సదనం డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్ పాషా జన్మదిన వేడుకలు 'తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా మరియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారికి పూలమాలవేసి, శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు చింతకింది వెంకటేశ్వర్లు, శనిగరం శ్రీనివాస్, గుండు మధు, ఆలేరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ జహంగీర్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాసిం, కమిటీ సభ్యులు సందేనా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కున్సీ విద్యార్థినీలకు ఉచితంగా సైకిళ్ల పంపిణీ







నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఆగష్టు 29(తీన్మార్ న్యూస్): మక్తల్ బిఆర్ఎస్ నేత కృష్ణ మండలం కున్సి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని పదవ తరగతి బాలికలకు మక్తల్ బిఆర్ఎస్ నేత విజెఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథ్ రెడ్డి ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం విద్యాభివృద్ధి కొరకు పాటుపడతానని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులు చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. విజెఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందన్నారు. అనంతరం ఉపాధ్యాయ బృందం వర్కటం జగన్నాథ్ రెడ్డి నీ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వర్కటం జగన్నాథ్ రెడ్డి తన స్వంత అన్నయ్యల భావించి విద్యార్థినిలు వారి యొక్క తల్లిదండ్రులు 100 మంది దాకా రాఖీలు కట్టి ఆదరించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శంకరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

**– రూ.10000/- అందజేసిన ఇటికాల చిరంజీవి**





అడ్డగూడూరు, ఆగస్టు 29(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా, అడ్డగుడూరు మండల పరిధిలోని రాపాక(డి) గ్రామంలో సూరారం నర్సయ్య మరణించారు.వారి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతి తెలిపి అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ.10,000/- రూపాయలు ఆర్థిక సహాయంఅందజేసిన కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు ఇటికాల చిరంజీవి వారితో పాటు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చిప్పలపల్లి పరుశరాములు, వార్డు సభ్యులు సూరారం గోపాల్ స్వామి, గ్రామ నాయకులు చిప్పలపల్లి బిక్షం, చిప్పలపల్లి వెంకన్న,చిప్పలపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పౌర్ణమికి ప్రత్యేక బస్సులు

**– యాదగిరి గుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్**




భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 29(తీన్మార్ న్యూస్): రాఖీ పూర్ణిమ సందర్భముగా ఈనెల 30,31 తేదీల్లో మహిళలకోసం ప్రత్యేక బస్సులు నడుపుతామని యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాదగిరిగుట్ట–హైదరాబాద్ మరియు ఉప్పల్–తిరుమలగిరి రూట్లలో ప్రయాణికుల సౌకర్యం కొరకు ఆదనపు బస్సులు నడుపుతామన్నారు. మహిళా ప్రయాణికుల కొరకు ప్రత్యేకంగా భువనగిరి, యాదాద్రి మరియు యాదగిరిగుట్ట బస్ స్టేషన్ లలో గిఫ్ట్ బాక్స్ లు ఏర్పాటు చేసామని , వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. సురక్షిత ప్రయాణానికి ఆర్టీసీ మీకు అందుబాటులో ఉంటుందని ఆయన అన్నారు.

ఈనెల 30, 31 తేదీల్లో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసిన మహిళా ప్రయాణికులు, బస్సు టికెట్ ల వెనుక తమ పేరు, ఫోన్ నెంబర్ వ్రాసి బాక్సుల్లో వేసి బహుమతులు పొందాలని ఆయన సూచించారు. అన్ని ప్రధాన బస్ స్టేషన్ లలో బాక్స్ లు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టు మిషన్లు సర్టిఫికెట్లు అందజేత

**– ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**





ఇబ్రహీంపట్నం, ఆగస్టు 29(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి మహిళా సేవా సహకార అభివృద్ధి సంఘం వారు నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణా, కుట్టు మిషన్ సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలోని శిక్షణ పొందిన 140మంది మహిళలకు కుట్టు మిషన్లను, సర్టిఫికెట్ లను అందజేశారు. అనంతరం

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల కు అన్ని విధాలుగా అండగా ఉంటూ వారి ఆర్థికాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తోందని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకట రమణా రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, మంచాల జెడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి, మంచాల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీరాల రమేష్, వివిధ అనుబంధ సంఘాల చైర్మన్లు, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## అరచేతిని అడ్డుపెట్టి చైనా పురోగమనాన్ని అడ్డుకోగలరా ?

అరచేతిని అడ్డుపెట్టి సూర్య కాంతిని ఆపగలమని అనుకొనే వారు బుర్ర తక్కువ కాదు... అసలు బుర్ర లేని వారు. నా కోడి కూయక పోతే ఎలా తెల్లవారుతుందో చూస్తా అన్నాడట వెనుకటికె వడో. ఇప్పుడు సరిగ్గా అమెరికా కూడా ఇదే స్థితిలో ఉంది. జపాన్ మీద అణుబాంబును వేసి తనకు లొంగకపోతే మీకూ ఇదే గతి అని బెదిరించిన అమెరికాకు మా దగ్గర కూడా ఉంది చూడమంటూ నా లుగేళ్లలోనే చూపిన సోవియట్ నేత స్టాలిన్ సంగతి తెలిసిందే. ఇప్పుడు టెక్నాలజీ యుద్ధం నడుస్తోంది. మేము, మా మిత్ర దేశాలు మీకు అవసరమైన చిప్స్‌ను అందించకపోతే మీరెలా ముందుకు పోతారో చూస్తాం అని అమెరికన్లు విసిరిన సవాలును తాడిని తన్నేవాడుంటే వాడి తలదన్నేవాడుంటాడన్నట్లుగా చైనా స్వీకరిం చింది. శాస్త్ర–సాంకేతిక రంగాల్లో స్వావలంబన సాధించేందుకు కావలసిన చర్యలన్నింటినీ చేపట్టాలని చైనా అధినేత సీ జిన్‌పింగ్ ఒక ఉన్నత స్థాయి సమావేశంలో కర్తవ్య నిర్దేశం చేశారు. జనవరి 31న కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో దీని గురించి చర్చించారు. నెల రోజులు కూడా గడవక ముందే ఫిబ్రవరి 21న పొలిట్ బ్యూరో పూర్తిగా ఈ అంశం గురించే చర్చించి అమెరికా విసిరిన సవాలును అధిగమించేందుకు దిశానిర్దేశం చేసిందంటే దానికి ఉన్న ప్రాధాన్యతను అర్ధం చేసుకోవచ్చు.అమెరికా ఎంతకు తెగించిందంటే ఒకవేళ చైనా గనుక తైవాన్ విలీనాన్ని బలవంతంగా అమలు చేస్తే అక్కడ ఉన్న చిప్స్ ఫ్యాక్టరీలన్నింటినీ పేల్చివేస్తామని హూంకరించింది. ప్రస్తుతం అధునాతన మైక్రో చిప్స్ తయారీలో చైనా లోని కంపెనీలు తిరుగులేని ఆధిక్యతలో ఉన్నాయి. దేశీయం గా చైనాలో పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నప్పటికీ చిప్స్ రూపకల్పన ఒక ఎత్తైతే వాటి తయారీకి అవసరమైన ఆధునిక యంత్ర పరికరాల తయారీ, పరిజ్ఞానంలో పశ్చిమ దేశాలు, జపాన్‌దే పైచేయి. తైవాన్, దక్షిణ కొరియా, జపాన్, అమెరికాల నుంచి ఎక్కువ భాగం చైనా దిగుమతి చేసుకుంటున్నది. ఇదే సరఫరా గొలుసు కొనసాగితే త్వరలోనే చైనా ఆర్థికంగా అగ్రగామిగా, మిలిటరీ రీత్యా మరింత పటిష్టంగా మారితే తన స్థానానికి ఎసరు వస్తుందని అమెరికా ఆం దోళన చెందుతోంది. 2018లో డోనాల్డ్ ట్రంప్ వాణిజ్య పోరు పేరుతో సాగించిన ప్రచ్ఛన్న యుద్ధంలో శాస్త్ర–సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, చైనాకు అవసరమైన విడి భాగాల ఎగుమతులను అడ్డుకోవటం కూడా ఒకటి. జో బైడెన్ ఏలుబడిలో అది మరొక రూపం తీసుకుంది. తమతో పాటు ఏ దేశం కూడా చిప్స్ సాంకేతిక పరిజ్ఞానం, వాటి ఎగుమతి, తయారు చేసే యంత్రాలను చైనాకు ఇవ్వకూడదని ఇతర దేశాల మీద అమెరికా ఒత్తిడి తెస్తోంది. అలా చేస్తే విస్తారమైన చైనా మార్కెట్‌ను కోల్పోతే తమ కార్పొరేట్ల ప్రయో జనాలకు దెబ్బ అని ఒక వైపు చెబుతూనే సదరు దేశాలు అమెరికా ఒత్తిడికి లొంగుతున్నాయి. ఏడాది క్రితం బ్రిటన్ లోని అతి పెద్ద చిప్స్ తయారీ కంపెనీ న్యూపోర్ట్ వాఫర్‌లో 86 శాతం వాటా లను చైనా సంస్థ వింగ్‌టెక్‌కు విక్రయించేందుకు ఒప్పందం కుదిరింది. రెండుసార్లు భద్రతాపరమైన అంశాలపై సమీక్ష తరువాతే ఇదంతా జరిగింది. అలాంటి ఈ ఒప్పందం తమ దేశ భద్రతకు ముప్పు అంటూ బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ఇటీవల దాన్ని రద్దు చేశాడు.ఇలాంటి పరిస్థితి ఏదో ఒక నాడు ఎదురు కానుందనే ముందు చూపుతో చైనా ఇటీవలి కాలంలో శాస్త్ర–పరిశోధనా రం గంలో పెద్ద మొత్తం ఖర్చు చేస్తున్నది. స్టాటిస్టా వెల్లడించిన సమాచారం ప్రకారం 2022లో అమెరికా 679 బిలియన్ డాలర్లు కేటాయిస్తే చైనా 551, జపాన్ 182 బిలియన్ డాలర్లు కాగా ఏడవ స్థానంలో ఉన్న మన దేశం 65 బిలియన్ డాలర్లని పేర్కొ న్నది. ఈ లెక్కన త్వరలో అమెరికాను వెనక్కు నెట్టేసి చైనా ముం దుకు పోనుంది. పిండి కొద్దీ రొట్టె అన్నట్లు ఖర్చును బట్టే ఫలితాలు కూడా ఉంటాయి. మన పరిశోధనలు మాత్రం ఆవు పేడ, మూత్రం లో బంగారాన్ని కనుగొనటం చుట్టూ తిరుగుతున్నాయి. శాస్త్ర–సాంకే తిక రంగాల్లో స్వావలంబన సాధించేందుకు కావలసిన చర్యలన్నింటినీ చేపట్టాలని చైనా అధినేత సీ జిన్‌పింగ్ ఒక ఉన్నత స్థాయి సమావేశంలో కర్తవ్య నిర్దేశం చేశారు. జనవరి 31న కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో దీని గురించి చర్చించారు. నెల రోజులు కూడా గడవక ముందే ఫిబ్రవరి 21న పొలిట్ బ్యూరో పూర్తిగా ఈ అంశం గురించే చర్చించి అమెరికా విసిరిన సవాలును అధిగమించేందుకు దిశానిర్దేశం చేసిందంటే దానికి ఉన్న ప్రాధాన్యతను అర్ధం చేసుకోవచ్చు.అమెరికా ఎంతకు తెగించిందంటే ఒకవేళ చైనా గనుక తైవాన్ విలీనాన్ని బలవంతంగా అమలు చేస్తే అక్కడ ఉన్న చిప్స్ ఫ్యాక్టరీలన్నింటినీ పేల్చివేస్తామని హూంకరించింది. ప్రస్తుతం అధునాతన మైక్రో చిప్స్ తయారీలో చైనా లోని కంపెనీలు తిరుగులేని ఆధిక్యతలో ఉన్నాయి. దేశీయం గా చైనాలో పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నప్పటికీ చిప్స్ రూపకల్పన ఒక ఎత్తైతే వాటి తయారీకి అవసరమైన ఆధునిక యంత్ర పరికరాల తయారీ, పరిజ్ఞానంలో పశ్చిమ దేశాలు, జపాన్‌దే పైచేయి. తైవాన్, దక్షిణ కొరియా, జపాన్, అమెరికాల నుంచి ఎక్కువ భాగం చైనా దిగుమతి చేసుకుంటున్నది. ఇదే సరఫరా గొలుసు కొనసాగితే త్వరలోనే చైనా ఆర్థికంగా అగ్రగామిగా, మిలిటరీ రీత్యా మరింత పటిష్టంగా మారితే తన స్థానానికి ఎసరు వస్తుందని అమెరికా ఆందోళన చెందుతోంది. 2012లో చైనాలో 49 వేల హైటెక్ కంపెనీలు ఉంటే 2021 నాటికి మూడు లక్షల 30 వేలకు పెరిగా యి. ప్రపంచంలో పరిశోధనకు పెద్ద మొత్తాలలో ఖర్చు చేస్తున్న అగ్రశ్రేణి రెండున్నరవేల కంపెనీలలో చైనావి 680 ఉన్నాయి. కరోనా, అమెరికా వాణిజ్య పోరు వల్ల చైనా కొన్ని ఇబ్బందులను ఎదుర్కొన్నది. రానున్న మూడు దశాబ్దాల్లో కొన్ని ఇబ్బందులు వచ్చినప్పటికీ అధునిక దేశంగా మారనున్నదని చైనా డైలీ పేర్కొన్నది. ఇప్పటి వరకు ప్రపంచ వినియోగదారులకు సరుకులు అందించిన దేశంగా ఉన్నది కాస్తా అదే ఒక ప్రధాన వినియోగదారుగా మార నున్నది. అందుకు అవసరమైన వస్తూత్పత్తికి పథకాలు వేస్తున్నది. కమ్యూనిస్టు చైనాకు ఇబ్బందులు, సవాళ్లు, వాటిని అధిగమించటం కొత్తేమీ కాదు. సాంకేతిక పరిజ్ఞానాన్నే కాదు, పెట్టుబడులను కూడా రాకుండా అడ్డుకున్న పశ్చిమ దేశాల కుట్రలను ఎదిరించి తాను ఎంచుకున్న మార్గంలో పురోగమించటంలో మరొక దేశానికి పోటీ కాదు, పోటీ లేదు. అణుబాంబు రూపొందించింది. అంతరిక్ష రంగంలో పరిశోధనలకు సోవియట్, తరువాత రష్యా మనకు అందించిన మేరకు కూడా చైనాకు ఇవ్వలేదు. అమెరికా సంగతి చెప్పనవసరం లేదు. అయినా చంద్రుడు, అంగారకుడి మీదకు చైనా సొంతంగా నౌకలను పంపటంతో పాటు అంతరిక్ష కేంద్రం నిర్మాణం కూడా చేస్తున్నది. కృత్రిమ మేథలో సవాలు విసురుతున్నది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి గృహలక్ష్మి పథకం కింద ఇండ్లు ఇవ్వాలి

**– సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యాణాల దామోదర్ రెడ్డి**



రామన్నపేట, ఆగస్ట్ 29(తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యాణాల దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ లాల్ బాహుదూర్ కు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించి ఇస్తామని ప్రకటించిన పేద మధ్యతరగతి వర్గాల ఓట్లతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు. మళ్లీ ఎన్నికలు వచ్చాయని అడవుడిగా గృహలక్ష్మి పథకాన్ని ప్రకటించి కంటి తప్పుడు చర్యగా మళ్ళీ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఇస్తున్న ఈ కొద్ది ఇండ్లలో కూడా రాజకీయ జోక్యం విచ్చలగా విడిగా కొనసాగుతుందని, గ్రామీణ ప్రాంతాలలోనూ పట్టణ ప్రాంతాలను స్లమ్ ఏరియాలో ఉండే నిరుపేదలకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ, పట్టణ సెక్రెటరీ శివరాత్రి సమ్మయ్య, సీనియర్ కామ్రేడ్ బాలగోని మల్లయ్య, ఊట్కూరి భాగవంతం, రచ్చ యాదగిరి, కళ్యాణ్ రామ్, చందర్, గంగాపురం వెంకటయ్య, ఏనుతల రమేష్, కళ్లెం దశరథ, కాడయ్య, విసం గాలయ్య, ఎస్ఎన్ చారి, కడమంచి జగన్నాథం, చల్ల యాదగిరి, మేడి మధు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**– బస్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**
**– ప్రైవేట్ వెహికల్స్ ను ఆశ్రయిస్తున్న విద్యార్థులు**
**– ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు – బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని**



నకిరేకల్ ప్రతినిధి, ఆగష్టు 29(తీన్మార్ న్యూస్): మండలంలో అన్ని రూట్లలో బస్సు సౌకర్యం కల్పించాలని బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని అన్నారు. చిట్యాల మండలం ఊరుమడ్ల గ్రామంలో ప్రజలతో కలిసి ఆమె మాట్లాడారు. అనేక మంది పిల్లలు వివిధ ప్రాంతాల్లో చదువుతున్నారని తెలిపారు. గ్రామీణ విద్యార్థులకు సరైన సమయానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో తరగతులకు హాజరుకాలేకపోతున్నారు. తప్పనిసరి పరిస్థితిలో ఆటోల్లో ప్రయాణించి ప్రమాదలకు గురైన సంఘటనలు ఉన్నాయన్నారు. విద్య సంస్థల ప్రారంభం అనంతరం బస్సులను పునరుద్దరించకపోవడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. గ్రామాల్లో వుండే ప్రజలు చిన్న చిన్న పనులు చేసుకోవడానికి ఇతర గ్రామాలకు, మండల కేంద్రాలకు వెళ్లే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే అన్ని రూట్లకు ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని కోరారు.

చిట్యాల మునుగోడు షటిల్ బస్సు నడిపితే చిట్యాల మండలం, మునుగోడు మండలంలో ఉన్న గ్రామాల్లో చాలా లాభం చేకూరుతుంది అని అన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే అభివృద్ధి కోసమే పార్టీ మారాను అని చెబుతున్న ఎమ్మెల్యే ఇక్కడి ప్రజలు, విద్యార్థుల గోస నీకు కనపడడం లేదా అని అన్నారు. ఇప్పటికైనా స్పందించి బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు లేనియెడల ఎమ్మెల్యే కు ప్రజలే బుద్ధి చెప్పుతారు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మండల అధ్యక్షులు గ్యార శేఖర్, మండల అడ్వైజర్ జిట్టా నర్సింగ్ రాజ్, నాయకులు అన్నమళ్ళ సైదులు, భీంపాక సైదులు, బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత టైలరింగ్ బ్యూటీషియన్ లో శిక్షణ పొందిన మహిళలు

**– సర్టిఫికెట్లను అందజేసిన జెడ్పీటీసీ మర్రి నిత్య నిరంజన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 29(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండలం దాద్పల్లి గ్రామంలో దుర్గాబాయి దేశ్ముక్ చిల్కూర్ ప్రాంగణం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత టైలరింగ్ బ్యూటిషన్ లో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్స్ ను మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అందజేసారు. ఈ సందర్భంగా జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అందుకు మనం వారికి చేయుతనివ్వాలని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో దాద్ పల్లి గ్రామ సర్పంచ్ దోర్జి చందు నాయక్, ఎంపీటీసీ నర్సింగ్ అనిత వెంకటేష్ గౌడ్, సిడిపిఓ శాంతి శ్రీ, చిలుకూరు ప్రోగ్రాం టైలరింగ్ ఇన్స్ట్రక్టర్ గీత, అంగన్వాడీ టీచర్ పద్మ, శిక్షణ పొందిన మహిళలు, తధితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గర్వణీయం

**– మహిళలకు మోదీ జీ రక్షా బంధన్ కానుక సిలిండర్ పై రూ.200 తగ్గింపు**
**– బిజెపి యాచారం మండలం అధ్యక్షులు తాండ్ర రవీంధర్**



యాచారం, ఆగస్టు 29(తీన్మార్ న్యూస్): నరేంద్ర మోడీ ప్రభుత్వం రాఖీ పండుగ సందర్భంగా వంట గ్యాస్ పై రెండు వందల రూపాయలు తగ్గిస్తూ మహిళలకు శుభవార్త చెప్పారని బిజెపి యాచారం మండలం అధ్యక్షులు తాండ్ర రవీంధర్ అన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉ చితంగా ఇస్తున్న ఉజ్వల వంట గ్యాస్ పై కూడా రెండు వందల రూపాలు తగ్గించింధీ మొత్తమ్ గా వంట గ్యాస్ పై నాలుగు వందల రూపాలు తగ్గించినందుకు బిజెపి యాచారం మండలం అధ్యక్షులు తాండ్ర రవీంధర్ మండల శాఖ నుండి ధాన్యవాధాలు తెలియజేసారు. అనంతరం వారు మాట్లాడుతు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ లు పది ఇరవాయి రూపాయలు పెంచితేనే గగ్గోలు పెట్టి కేంద్ర ప్రబుత్వాని తిట్టి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ తగలబెట్టే వాలు ఇప్పుడు నరేంద్ర మోడీ ఫోటో పెట్టి పాలాభిషేకం చెయ్యాలన్నారు. అన్నీ వర్గాల ప్రజల గురించి ఆలోచన చేసే పార్టీ బిజెపి యేనని ఎలాంటి పక్షపాతము లేకుండా అందరికి సమానంగా సంక్షేమ పథకాలు అందిస్తోంది అని అన్నారు.

## చిత్తాపూర్ గ్రామంలో పోచమ్మ దేవాలయం నిర్మాణం

**– 50 వేల రూపాయలు అందజేసిన మంచాల జెడ్పీటీసీ మర్రి నిత్య నిరంజన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, ఆగస్టు 29(తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంచాల మండలం, చిత్తాపూర్ గ్రామంలో పోచమ్మ దేవాలయం నిర్మాణం కోసం మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి తన సొంత నిధుల నుండి ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలకు 50వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్బంగా మరి నిత్య నిరంజన్ రెడ్డి మాట్లాడుతు ప్రపంచ మానవాళికి భక్తితో పాటు మంచి ఆలోచనలు, సంఘ సేవ అలవడేందుకు దేవాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు ప్రజలకు ఆహ్లాదాన్ని ఇచ్చే విధంగా దేవాలయాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో చిత్తాపూర్ గ్రామ సర్పంచ్ బొడ్డు నాగరాజు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ దాన్నే భాషయ్య, రావుల జంగయ్య, శ్రీనివాస్, జీలమోని శర్మేష్, తధితరులు పాల్గొన్నారు.

## కరాటే చాంపియన్షిప్ కు మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఎంపిక



పెబ్బేరు, ఆగస్టు 29(తీన్మార్ న్యూస్): సెప్టెంబర్ 9,10 వ తేదీలలో కేరళలోని, త్రివేంద్రంలో సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ (కియా) పోటీలు జరగనున్నాయి. ఈపోటీలకు వనపర్తి జిల్లా నుండి పెబ్బేరులోని మాస్టర్ మైండ్స్ స్కూల్ విద్యార్థులు ట్వింకిల్ రెడ్డి మరియు చందన నాగ జయశ్రీ ఎంపికయ్యారు. వీరిని పాఠశాల డైరెక్టర్ ఈ.రంగారెడ్డి సత్కరించి, అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు కరాటే మాస్టర్ పాల్గొన్నారు.

## బీ ఆర్ ఎస్ పార్టీలో చేరిన అమర చింత యువకులు



నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, ఆగష్టు 29(తీన్మార్ న్యూస్): నారాయణ్ పేట జిల్లా కేంద్రం మక్తల్ నియోజకవర్గం, అమర చింత మున్సిపాలిటీ కి చెందిన యువకులు మంగళవారం మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. యువకులు అందరినీ కండువాలతో అహ్వానం పలికారు. ఎమ్మెల్యే ప్రసంగిస్తూ రాబోయే ఎన్నికల్లో యువత ప్రాముఖ్యత చాలా అవసరం అని తెలియజేశారు.

## కూసుమంచి శివాలయంలో చోరీ



కూసుమంచి, ఆగస్ట్ 29(తీన్మార్ న్యూస్): ఖమ్మం జిల్లా కూసుమంచిలోని కాకతీయుల కాలం నాటి శివాలయంలో గుర్తు తెలియని దుండగులు చోరికి పాల్పడ్డారు. ఆలయంలోని తాళాలు పగల కొట్టి లోనికి ప్రవేశించిన దుండగులు హుండీని పగలగొట్టి నగదు చోరీ చేశారు. ఉదయాన్నే ఆలయాన్ని తెరిచేందుకు వచ్చిన అర్చకులు చూసి చోరి జరిగినట్టుగా గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సుమారు 25వేల నగదు అపహరణకు అయినట్లు భావిస్తున్నారు. చోరీ జరిగిన తీరు సీసీ కెమెరాలో రికార్డ్ అయింది.

## బీసీ బందుచెక్కులను పంపిణీ చేసిన మదర్ డైరీ డైరెక్టర్ సోమిరెడ్డి



ఆలేరు, ఆగస్టు 29(తీన్మార్ న్యూస్): బీసీ బందు కింద మంజూరైన అర్హులైన బీసీలకు మంగళవారం మదర్ డైరీ డైరెక్టర్ దొంతిరి సోమిరెడ్డి లక్ష రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీల్లో కులవృత్తిదారులను ఆదుకునేందుకే ఈ పథకాన్ని తీసు కొచ్చిందన్నారు. లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. కులవృత్తులను నమ్ముకొని జీవిస్తున్న వారికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జంగస్వామి, లబ్ధిదారులు వెంకటేష్, నర్సింలు, పూజ, తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి



పాలమూరు : 1999 అనంతరం నియమించిన ఉద్యోగులందరికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని విద్యుత్ ఉద్యోగుల ఐక్య కార్యా చరణ సమితి కన్వీనర్ డి.చంద్ర మౌళి డిమాండ్ చేశారు.విద్యుత్ ఉద్యోగులకు పీఆర్సీ అమలుతో పాటు, పలు సమస్యల పరిష్కా రం కోసం చేపట్టిన ఆందోళన కొనసాగించారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న తమకు దీర్ఘకాలిక సమస్యలు ఈపీఎఫ్, జీపీఎఫ్ అమలు చేయడం లేదన్నారు. విద్యుత్ ఉద్యోగుల హక్కుల కోసం రాష్ట్ర జేపీసీ పిలుపు మేరకు మహబూబ్‌నగర్ జిల్లా జేపీసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టి నట్లు వివరించారు. పీఆర్సీపై టీఎస్ఎస్పీడీసీఎల్ యాజమాన్యం అలసత్వం ప్రదర్శిస్తోందన్నారు. సమావేశంలో జి.స్వామి, పాండు, కేఎల్.శ్రీనివాసులు, బాబ్య, కె.వెంకటనారాయణ, నవీన్‌కుమార్, గంగా ధర్, జగన్, షకీల్, మహిళా ఉద్యోగ సంఘం నాయకురాలు ఆసియా ముబిన్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పనులు త్వరగా పూర్తి చేయాలి

నారాయణపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి న 'మన ఊరు – మన బడి' పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అ ధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో పంచాయతీరాజ్ అధికారులతో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. జిల్లాలో మొదటి విడతగా ఎంపికైన 174 పాఠశాలల్లో ఇప్పటి వరకు 98శాతం పనులు పూర్తి కాగా, మిగతా పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొన్ని పాఠశాలల్లో ప్రహరి, మరుగుదొడ్ల నిర్మాణం, ఫ్లోరింగ్ పనులు చేయాల్సి ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తి చేసి ఫర్నీచర్ ఏర్పాటు చేయాలన్నారు. ఇతర పాఠశాలల్లో నిర్మిస్తు న్న కిచన్‌షెడ్‌లు, డైనింగ్ హాల్, గ్రామాల్లోని అభివృద్ధి వచ్చేనెల లోపు పనులు పూర్తి చేయాలన్నారు. మండలాల వారిగా జరుగుతున్న పనుల గురించి ఏఈల ను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత పనులు పూరై డబ్బులు చెల్లిం చామని, ఇంకా ఎవరికైనా డబ్బులు రాకుంటే తమ దృష్టికి తీసుకు రావాలని కోరారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్, ఈఈ పీఆర్ నరేందర్, డీపీవో మురళి, బాబురావు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే తనిఖీలు

- అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి
- సరైన పత్రాలు లేని 57 వాహనాలు స్వాధీనం
- డీఎస్పీ ఆనంద్ రెడ్డి




పెబ్బేరు, ఆగస్టు 29(తీన్మార్ న్యూస్): శాంతి భద్రతల పరిరక్షణ, నేర నిర్మూలనకు ఎస్పీ ఆదేశాల మేరకు నిర్బంధ తనిఖీలను చేపడుతున్నామని డీఎస్పీ ఆనంద్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా, పెబ్బేరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొర్రం తోట కాలనీ, జిల్లా పరిషత్ పాఠశాల ఏరియాలో మంగళవారం నిర్వహించిన పోలీసు కమ్యూనిటీ ప్రోగ్రాం కార్యక్రమం నిర్వహించారు.

సరైన పత్రాలు లేని 57 ద్విచక్ర వాహనాల ను సీజ్ చేశారు. డిఎస్పీ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ నేరాల నిర్మూలనకు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో ఎన్నికల నిర్వహణ జరుగు తుందని, ఎవరు గొడవలకు పాల్పడకుండా, లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తకుండా ప్రవర్తించాలని సూచించారు.
యువత చెడు అలవాట్లకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. వాహనాలను నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. మహిళల భద్రతే పోలీసుల లక్ష్యమని, మహిళలు, యువతులు చిన్నపిల్లలతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. పాత వాహనాలు కొనేటప్పుడు వాటి యొక్క డాక్యుమెంట్స్ చెక్ చేసుకుని కొనాలని సరైన పత్రాలు లేని వాహనాలను కొనుగోలు చేయవద్దని అన్నారు. ఎవరైనా అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే డయల్ 100 కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో కొత్తకోట సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఆత్మకూరు సిఐ రత్నం, పెబ్బేరు ఎస్ఐ జగదీశ్వర్, కొత్తకోట సర్కిల్ ఎస్ఐలు, ఏఎస్ఐ లు, 68మంది పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం




భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 29(తీన్మార్ న్యూస్): మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా మంగళవారం "జాతీయ క్రీడా దినోత్సవం"ను శాంతి స్పోర్ట్స్ అసోసియేషన్ బోనగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయురాలు భారతి ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ధ్యాన్ చంద్ జీవిత చరిత్రను ప్రతి క్రీడాకారుడు అధ్యయనం చేసి, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాంతి స్పోర్ట్స్ అసోసియేషన్
అధ్యక్షులు చింతల కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి పాండురంగం, కోశాధికారి గొనూరు శ్రీనివాస్, అసోసియేషన్ సభ్యులు అనిల్ కుమార్, గణేష్, హిమ , సింధు వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాళు ్ళ, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# తీన్మార్ న్యూస్ ప్రత్యేక కథనానికి స్పందన

## అభాగ్యుల ... ఆపన్న హస్తంగా మన ఆపద్బాంధవులు ఫౌండేషన్

## - నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన సంస్థ ప్రతినిధి


అభాగ్యులు.. ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు

భువనగిరి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 29(తీన్మార్ న్యూస్): తీన్మార్ తెలుగు దిన పత్రిక గత కొద్దిరోజుల క్రితం ప్రచురించిన అభాగ్యులు ....ఆపన్న హస్తం కోసం ఎదురుచూపులు.....అనే ప్రత్యేక కథనానికి మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ వారు స్పందించారు. జిల్లాలోని రామన్నపేట మండలం, నిదానపల్లి గ్రామానికి చెందిన సల్ల శ్రీను తండ్రి మల్లయ్య అనే నిరుపేద కుటుంబము అతనికి ముగ్గురు చిన్న పిల్లలు కావడం భార్య మానసిక స్థితి బాగోలేక మూడు సంవత్సరాల నుండి హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ ఏ పని చేయ లేకుండా ఉ ండడం, ఉన్న ఇల్లు శిథిలావస్థకు చేరి మొన్న కురిసిన వర్షాలకు పూర్తిగ ధ్వంసం అయింది అని ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నా కుటుంబం అని సమాచారం అందిన వెంటనే స్పందించి మంగళవారం నాడు మన ఆపద్బాంధవులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం, 14 రకాల నిత్యవసర సరుకులు వారికి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు సామాజిక కార్యకర్త సైదులు మాట్లాడుతూ అనుకోని సంఘటనలతో కుటుంబ భారం పెరిగి ఆకలితో అలమటి ఇస్తున్న కుటుంబాలకు ఆకలి తీర్చాలని మానవత్వం కలిగిన 950 మంది సభ్యుల సహకారంతో మూడు పోయిరాళ్ళ మీద నాలుగు అన్నం మెతుకులు ఉడికించి, మనం తిని అన్నం ముద్దలో ఒక మెతుకు పేద వారికి సహాయం అనే లక్ష్యంతో ఏర్పడి ఉమ్మడి రాష్ట్రాల్లో అనేక ప్రాంతాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జినుకుల శ్రీనివాస్, సామాజిక కార్యకర్త బత్తుల గణేష్, కన్నెబోయిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.




# నేతల అండ.. ఆగని దందా!



నిర్మల్: ప్రభుత్వ ఖజానాకు ఆదాయం ఎక్కువగా సమకూర్చే శాఖల్లో మైనింగ్ ఒకటి.. ఇందులో అధికారులు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉ ండటం జిల్లాలో అక్రమార్కులకు కలిసి వస్తుండగా.. ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. మైనింగ్ అనుమతులు పొందిన కొందరుండగా.. అను'మతి' లేకుండానే మరికొందరు యథేచ్ఛగా అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్నారు. దీంతో పర్యావరణానికి హాని కలగడం తోపాటు ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం కోల్పోవాల్సి వస్తోంది. అధికారులు, సిబ్బంది కొరతతో పర్యవేక్షణ కరవైంది. మరోవైపు నేతలు, ప్రజాప్రతినిధుల అండతో అక్రమార్కులు జిల్లాలోని వాగులు, ఒర్రెల నుంచి ఇసుక తరలిస్తుండగా.. గుట్ట ప్రాంతాల నుంచి మొరం తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. భూగర్భ, గనుల శాఖతోపాటు రెవెన్యూ, పోలీసు, భూగర్భ జల శాఖ, ట్రాఫిక్ విభాగాలు అక్రమ ఇసుక, మొరం తరలింపును నిరోధించాల్సి ఉంటుంది. ఇందులో ముఖ్య భూమిక భూగర్భ, గనుల శాఖ చూడాలి. ఈ శాఖలో జిల్లాకు నాలుగు పోస్టులు మంజూరు ఉండగా.. ప్రస్తుతం ఒక్కరే ఉన్నారు. రాయల్టీ ఇన్‌స్పెక్టర్, సీనియర్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం సహాయ సంచాలకునిగా ఉన్న క్రాంతికుమార్‌కు జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారిగా ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించడంతోపాటు కామారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి భూగర్భ, గనులశాఖ సహాయ సంచాలకునిగా కొనసాగుతున్నారు. అక్రమ దందాపై అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ లేక 18 గ్రామీ ణ మండలాలు, మూడు పురపాలికలు ఉన్న జిల్లాలో ఇసుక తరలింపునకు అడ్డుకట్ట పడడం లేదు. నియంత్రించాల్సిన మిగతా శాఖలు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తుండటంతో అక్రమార్కుల ఆగడాలు సాగుతున్నాయి. జిల్లాలో అధికార పార్టీ నేతలు, ప్రజాప్రతినిధుల అండతో అక్రమ మొరం, ఇసుక వ్యాపారం జోరుగా సాగుతోంది. ఎలాంటి అనుమతి లేకుండా మొరం తరలింపును అధికారులు అడ్డుకునే ప్రయత్నం చేస్తే.. సదరు నేతలు మధ్యవర్తిత్వం వహిస్తుండటంతో అక్రమార్కుల దందా దర్జాగా సాగుతోంది. లక్ష్మణచాంద మండలం వద్యాల్ తాండ సమీపంలో, జిల్లా కేంద్రం సమీపంలోని నాగనాయిపేట్ దగ్గర, దిలావర్‌పూర్ మండలం సిర్గాపూర్, ఇలా అంతగా రాజకీయ జోక్యం ఉండటంతో సంబంధిత అధికారులు, సిబ్బంది మిన్నకుండిపోవాల్సిన పరిస్థితులు నెలకొనడంతో ఈ దందా మూడు టిప్పర్లు, ఆరు ట్రాక్టర్లలో యథేచ్ఛగా సాగుతోంది. గతేడాది కురిసిన భారీ వర్షాలతో ప్రాజెక్టులు నిండటంతో మిగులు జలాలు బయటకు వదలడంతో వాగులు, నదుల్లో పెద్దఎత్తున ఇసుక వచ్చి చేరింది. నాణ్యతతో ఉన్న ఇసుక ఉండటంతో వాటిని తోడుకునేందుకు అనధికారికంగా పరివాహక ప్రాంత గ్రామాలు వేలం పాటలు నిర్వహించారు. ఒక్కో చోట రూ. లక్ష నుంచి రూ. 15 లక్షల వరకు వెచ్చించి దక్కించుకున్నారు. వాటిని తీసుకున్న సదరు వ్యక్తులు ట్రాక్టర్‌కు రూ. 700 నుంచి రూ. వెయ్యి వరకు, టిప్పర్‌కు రూ. 1,500 నుంచి రూ. 3 వేల వరకు వసూలు చేస్తున్నారు. తరలించే వారు నీటి నుంచి తీస్తూ అక్కడే జాలి పడుతున్నారు. కళ్లెదుటే ఇదంతా సాగుతున్నా.. పట్టించుకున్న వారే కరవయ్యారు.

# పంచాయతీలకు ప్రోత్సాహకం..



మంచిర్యాల :హాజీపూర్ మండలంలోని గుడిపేట పంచాయతీని కనీస మౌలిక వసతుల కల్పన కింద జాతీయ పంచాయతీ అవార్డుకు ప్రతిపాదించారు. ఇందులో రహదారులు, తాగునీటి సరఫరా, కార్యాలయంలో కంప్యూటర్ సేవలు, బస్‌స్టాప్, కార్యాలయ భవనం, మరుగుదొడ్ల సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ, వారసంత, రీడింగ్ గది, వీధిదీపాల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక ప్రొఫార్మాలో పొందుపరిచారు. గ్రామంలోని వసతులను పరిశీలించిన ప్రభుత్వం వంద మార్కులు వేసింది. దీంతో జాతీయ పంచాయతీ అవార్డు దక్కే అవకాశముంది. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పంచాయతీల్లో మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి, మెరుగైన సేవలు, సామాజిక భద్రత వంటి వాటిలో ప్రజలకు అందుతున్న సేవలను గుర్తించి పంచాయతీలను ప్రోత్సహించేందుకు కేంద్రం జాతీయస్థాయిలో అవార్డులు అందజేయనుంది. దీనికోసం క్షేత్రస్థాయిలో ఆయా పంచాయతీల్లో నిధుల వినియోగం, సామాజిక భద్రత, మహిళలు, చిన్నారుల సేవలు, ఆర్థిక వృద్ధి, ఆరోగ్యం, తాగునీరు, పారిశుద్ధ్య పనులు, రికార్డుల అమలు, పన్నుల వసూళ్లు వంటి పలు అంశాల్లో చూపిన ప్రతిభ ఆధారంగా ప్రతిపాదనలు పంపించారు. వీటిని పరిశీలించి జాతీయ పంచాయతీ అవార్డులు అందజేయనుంది. ఇప్పటికే ప్రతిపాదనలను పరిశీలించిన కేంద్రం పంచాయతీలకు మార్కులు కేటాయించింది. వీటిలో ఐదు పంచాయతీలు వివిధ అంశాల్లో వంద మార్కులు సాధించడంతో అవార్డులు దక్కే అవకాశాలున్నాయి. జాతీయ స్థాయిలో వివిధ అంశాల ఆధారంగా ప్రజలకు ఉత్తమంగా సేవలు అందించిన పంచాయతీలను పరిశీలించి ఆయా పంచాయతీలకు జాతీయస్థాయి అవార్డులు అందజేయాలని కేంద్రం నిర్ణయించింది. గ్రామాల్లో వివిధ అంశాలపై ప్రత్యేకంగా రూపొందించిన ప్రొఫార్మాలో వివరాలు సేకరించి మార్కులు కేటాయిస్తోంది. జిల్లా వ్యాప్తంగా తొమ్మిది విభాగాల్లో పంచాయతీలను విభజించి అధికారులు ప్రతిపాదనలు పంపించార్లు. ప్రజల ఆర్థికాభివృద్ధి, ఆరోగ్యం, పిల్లలు, మహిళల సంక్షేమం, పారిశుద్ధ్యం నిర్వహణ, కనీస మౌలిక వసతుల కల్పన, సామాజిక భద్రత, గుడ్‌గవర్నెన్స్, తాగునీటి లభ్యత వంటి అంశాలపై పంచాయతీలను ఎంపిక చేసి ప్రొఫార్మాలో పొందుపరిచి పంపించారు. వీటిని పరిశీలించిన ప్రభుత్వం జిల్లా వ్యాప్తంగా కనీస మౌలిక వసతుల కల్పన కింద రెండు, సామాజిక భద్రత కింద రెండు, గుడ్‌గవర్నెన్స్ కింద ఒక పంచాయతీకి వంద మార్కులు కేటాయిం చింది. మెరుగైన మార్కులు సాధించిన ఐదు పంచాయతీలకు జాతీయ పంచాయతీ అవార్డులు దక్కే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్దేశిత అంశాల్లో పంచాయతీల పనితీరును పరిశీలించి అర్హత కలిగిన పంచాయతీల వివరాలను ప్రత్యేక ప్రొఫార్మాలో పొందుపరిచి పంపించాం. జాతీయ పంచాయతీ అవార్డులు అందజేయడం వల్ల పంచాయతీలకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందే అవకాశముంటుంది. అభివృద్ధిలో పోటీతత్వం పెరుగుతుంది.

# నిధుల్లేక.. ముందుకు సాగక..



మాచర్ల :బెల్లంకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభివృద్ధి పనులకు నాడు.. నేడు కింద రూ.45.87 లక్షల నిధుల్ని కేటాయించారు. రివాల్వింగ్ ఫండ్‌తోపాటు అదనంగా వచ్చిన నిధులు కలిపి రూ.10 లక్షలు అందాయి. వాటితో మరుగుదొడ్లు, తాగునీటి బోరు నిర్మాణం చేపట్టారు. కళాశాల చుట్టూ ప్రహరి గోడ నిర్మాణానికి సామగ్రి కొనుగోలు చేశారు. ఆ పనితోపాటు మిగిలిన వాటిపై దృష్టి సారిద్దామంటే నిధుల్లేవు. దీంతో నెల రోజులుగా నాడు.. నేడు పనులు ఈ కళాశాలలో నిలిచిపోయాయి. సత్తెనపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.51.63 లక్షలు కేటాయించారు. రివాల్వింగ్ ఫండ్‌గా రూ.7.74 లక్షలు కేటాయించారు. వాటితో గతంలో నాబార్డు నిధులతో నిర్మించి అసంపూర్తిగా ఉన్న పైఅంతస్తులోని గదుల ఫ్లోరింగ్ చేపట్టారు. ఆర్వో ప్లాంట్ వచ్చినా ఇంకా బిగించలేదు. కేంద్రీకృత సంస్థల నుంచి తలుపులు, ఫర్నీచర్, భవన నిర్మాణ సామగ్రి సరఫరా అవ్వాల్సి ఉండగా ఇంకా రాలేదు. దీంతో పనులు రెండు నెలలుగా జరగట్లేదు. నిధుల్లేక.. కేంద్రీకృత సంస్థల నుంచి సామగ్రి సరఫరా అవ్వక జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నాడు.. నేడు పనులు నిలిచిపోయాయి. గతేడాది ఆగస్టులో కళాశాలల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించింది. విద్యార్థుల తల్లిదండ్రులు, కళాశాల బాధ్యులు, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కళాశాల అభివృద్ధి కమిటీల్ని ఏర్పాటు చేసి వాటితో పనులు చేపట్టేందుకు అక్టోబరు వరకు సమయం పట్టింది. పనులు వేగవంతమవుతున్న తరుణంలో రెండో విడత నిధులు అందలేదు. దీంతో ఎక్కడికక్కడ పనులు ఆగిపోయాయి. కొన్ని కళాశాలల్లో రివాల్వింగ్ ఫండ్‌లో కొంత నగదు మిగిలి ఉన్నప్పటికి అవి ఎందుకు కొరగాకుండా ఉన్నాయి. మొత్తం కేటాయింపుల్లో 15 శాతమే తొలివిడతలో ఇచ్చారు. వాటితో వెంటనే పనులు చేపడితే మిగిలిన నిధులు, కేంద్రీకృత సంస్థల నుంచి అవసరమైన సామగ్రి, పరికరాలు సమకూరుస్తామని చెప్పినా అటు నిధులు.. ఇటు సామగ్రి రావట్లేదు. జిల్లాలో తొమ్మిది కళాశాలలుండగా అన్నింటికి నిధులు విడుదలయ్యాయి. రివాల్వింగ్ ఫండ్ ఖర్చయిపోయి మిగిలిన ముఖ్య పనులకు నిధుల అవసరం ఉ న్నా అవి ఇంకా రావట్లేదు. నిధులు త్వరగా విడుదల అవ్వకుంటే ఇప్పటివరకు పూర్తయిన పనులతో ప్రయోజనం ఉండదనే అభిప్రాయం కొన్ని కళాశాలల అభివృద్ధి కమిటీల నుంచి వ్యక్తమవుతోంది.

# పనుల్లో జాప్యం.. స్థానికులకు శాపం



నిర్మల్ : 'పట్టణంలోని చైన్‌గేట్- బంగల్‌పేట్ మార్గంలో నిత్యం వాహనరద్దీతో ప్రజలు సతమతమవుతున్నారు. ముఖ్యంగా పాత బస్తీ ప్రాంతం వారికి ఈ మార్గం నరకయాతనగా మారుతోంది. దీర్ఘకాలంగా నెలకొన్న ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాం. రహదారిని 40 అడుగులుగా విస్తరిస్తాం. విద్యుద్దీపాలు ఏర్పాటుచేస్తాం. రాకపోకలు సులభతరం చేస్తాం. ప్రజలు సహకరించాలి.'.. కొన్నేళ్ల క్రితం నాయకులు ఎంతో ఆర్భాటంగా చేసిన ప్రకటన ఇది. కానీ, ఆచరణలో అమలుకు నోచుకోలేదు. రోజులు గడుస్తున్నా పనులు ఇంకా కొనసా.. గుతూనే ఉన్నాయి. ఫలితంగా స్థానికులంతా నిత్యం ఇక్కట్లతో సతమతమవుతున్నారు. ప్రధాన మార్గం కావడంతో భవిష్యత్తు అవసరాలకు ఇబ్బందులు ఏర్పడకుండా రహదారిని విస్తరించాలని నిర్ణయించారు. ఇరువైపులా ఉన్న ఇళ్లు, దుకాణాలు, ఇతర నిర్మాణాలు తొలగిస్తామని, నష్టపోయే బాధితులను ఆదుకుంటామని ప్రకటించారు. దీంతో రహదారి విస్తరణకు అందరూ అంగీకరించారు. అయితే.. క్రమపద్ధతిలో పనులు చేపట్టాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో దాన్ని విస్మరించారు. ఇష్టారీతిన తొలగించారు. దీంతో కొన్ని ప్రదేశాల్లో రహదారి వెడల్పుగాను, మరికొన్నిచోట్ల ఎప్పటిలాగే అన్నట్లుగా పరిస్థితి తయారైంది. కొన్నిచోట్ల ఇరువైపులా మురుగుకాలువలు నిర్మించగా, మరికొన్నిచోట్ల పనులు జరగాల్సి ఉంది. ఇరువైపులా వీధిదీపాలు ఏర్పాటుచేసేందుకు పిల్లర్లను నిర్మిస్తున్నారు. జాతీయరహదారి సుందరీకరణ పేరిట శివాజీచౌక్ నుంచి డాక్టర్స్‌లేన్ వరకున్న మార్గాన్ని రూ. 7 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి చేశారు. ఇరువైపులా పాదబాటలు నిర్మించారు. అవసరమైన చోట్ల విస్తరణ చేశారు. తక్కువ సమయంలోనే ఈ పనులన్నీ పూర్తయ్యాయి. ప్రధాన మార్గం కావడంతో వేగంగా పనులు చేపట్టడం హర్షణీయమే అయినా.. అత్యవసరమైన అంతర్గత రహదారి విషయంలో మాత్రం నిర్లిప్తతగా వ్యవహరించడం స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది. పైన పటారం- లోన లొటారం అన్నచందంగా పరిస్థితిని మార్చారని మండిపడ్తున్నారు. చైన్‌గేట్ నుంచి బ్రహ్మపురి పోస్టాఫీసు వరకు రహదారిని బీటీ రోడ్డుగా మార్చారు. ఇదంతా హడావిడిగా పూర్తిచేశారు. ఫలితంగా నెలలు తిరక్కుండానే రోడ్డు దెబ్బతింటోంది. పలుచోట్ల గుంతలు ఏర్పడుతున్నాయి. బ్రహ్మపురి నుంచి బంగల్‌పేట్ వరకున్న రహదారిని తవ్వి అలాగే వదిలేశారు. దీంతో పనులు చేయడాన్ని మర్చిపోయారా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. అదే సమయంలో నిత్యం వచ్చిపోయే వాహనాలతో ఈ మార్గమంతా దుమ్మురేగుతోంది. సమీపంలో నివసిస్తున్నవారు, వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పటికప్పుడు పనులు పూర్తిచేస్తామని అధికారులు చెప్తున్నా.. ఆచరణలో మాత్రం చిత్తశుద్ధి కరవవుతోంది. గాంధీచౌక్ ప్రాంతంలో నిత్యం రద్దీగా ఉంటుంది. రహదారి పనులు నెమ్మదిగా సాగుతున్నాయి.

# రూ.5వేల కోట్లు.. ఆదాయమే లక్ష్యం!



సంగారెడ్డి :జిల్లాలోని హెచ్ఎండీఏ పరిధి అసైన్డు భూముల్లో లేఔట్లు వేసి విక్రయించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. ఇందులో భాగంగా గతంలో ఈ భూములను పంపిణీ చేసిన భూములను రైతుల నుంచి వెనక్కి తీసుకుంటున్నారు. భూములు ఇస్తే ఎలాంటి ప్రయోజనాలు కల్పిస్తారో వారికి చెబుతూ ఒప్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. అన్ని హంగులతో లేఔట్‌లను అభివృద్ధి చేసిన తర్వాత ఎకరా వెనక్కి ఇచ్చిన రైతుకు 600 గజాల స్థలాన్ని అందిస్తామంటున్నారు. అమ్ముకో వడానికీ అవకాశం కల్పిస్తామని స్పష్టం చేస్తున్నారు. మిగతా స్థలాలను వేలం పద్ధతిలో అమ్మడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు రూ.5వేల కోట్ల వరకు సమకూరుతాయని అంచనా వేస్తున్నారు. జిన్నారం, అమీన్‌పూర్ మండల కేంద్రాలతో పాటు కంది మండలం ఆరుట్ల, ఇంద్రకరణ్, సంగారెడ్డిలోని ఫసల్‌వాది, మునిపల్లిలోని బుధేరా, రామచంద్రాపురంలోని కొల్లూరు, పటాన్‌చెరులోని చిట్కుల్, ఇస్నాపూర్, లక్డారం తదితర ప్రాంతాల్లో కలిపి మొత్తం 1289.27 ఎకరాలను సమీకరించాలనేది లక్ష్యం. 966 మంది రైతుల చేతుల్లో ఈ భూములున్నాయి. రోడ్లు, పార్కులు ఇతరత్రా అవసరాలకు పోను ఎకరాలో 2,800 గజాల స్థలం నిర్మాణాలకు అందుబాటులోకి తెచ్చేలా కసరత్తు చేస్తున్నారు. ఈలెక్కన 36.11లక్షల గజాల స్థలం వస్తుంది. భూములు ఇచ్చిన రైతులకు స్థలాలను కేటాయించగా 29.87 లక్షల గజాల స్థలం అమ్మడానికి సిద్ధంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. పటాన్‌చెరు మండలం లక్డారంలోని సర్వే సంఖ్య 738లో 184 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. దీనిని అభివృద్ధి చేసి అమ్మితే రూ.1,288కోట్ల ఆదాయం వస్తుందనేది అంచనా. ఇదే మండలం చిట్కుల్‌లోని సర్వే సంఖ్య472లో 49.03ఎకరాలు, ఇస్నాపూర్‌లోని 496సర్వే సంఖ్యలో 27.20 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ మూడుచోట్ల భూములు ఎవరికీ కేటాయించక పోవడంతో ప్రక్రియ చకచకా సాగుతోంది. చిట్కుల్‌లో రూ.412కోట్లు, ఇస్నాపూర్‌లో రూ.192కోట్లు వస్తాయనేది అంచనా. రామచంద్రాపురం పరిధి కొల్లూరు సర్వే సంఖ్య 191లో 55.34ఎకరాలు, సర్వే సంఖ్య 297లో 200 ఎకరాల భూమి ఉంది. గతంలో వీటిని రైతులకు కేటాయించారు. ప్రస్తుతం భూసమీకరణ కోసం వారితో అధికారులు చర్చలు సాగిస్తున్నారు. ఈ రెండు సర్వే సంఖ్యల్లో లేఔట్‌ను అభివృద్ధి చేయడం ద్వారా రూ.1,516 కోట్ల ఆదాయం సమకూరుతుందని భావిస్తున్నారు. జిన్నారం, కంది, సంగారెడ్డి, మునిపల్లి మండలాల పరిధిలో ఇప్పటికే చాలా మంది రైతులు అంగీకరించగా.. భూమిని స్వాధీనం చేసుకున్నారు. మిగతా ప్రక్రియ వివిధ దశల్లో ఉంది. జిల్లాలో మొత్తం రూ.5వేల కోట్ల ఆదాయమే లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారు.

# భారీ వాహనాల నియంత్రణకు శాశ్వత చర్యలు



అంతర్గాం:శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ఆనకట్ట, జలాశయాలను నిషేధిత ప్రాంతాలుగా గుర్తించారు. అనుమతి లేకుండా వాహనాలతో డ్యాం, కరకట్టల రహదారి మీదుగా రాకపోకలు సాగించడానికి వీల్లేదు. ఇంతవరకు బాగానే ఉన్నా పదేళ్లుగా ఈ నిబంధన సక్రమంగా అమలు కావడం లేదు.డ్యాంకు ఇరువైపులా రెండు ప్రధాన ద్వారాలున్నాయి. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలకు చెందిన పరిసర ప్రాంత ప్రజలు అత్యవసర సేవల నిమిత్తం చిన్న వాహనాల్లో అటూ, ఇటూ రాకపోకలు సాగించేందుకు అనుమతి ఇచ్చేవారు. అంతర్గాం మండలం కొత్తగా ఏర్పాటు కావడంతో స్థానిక గ్రామాల ప్రజలు తమకు సమీపంలో ఉన్న మంచిర్యాల పట్టణానికి వ్యాపార, వాణిజ్య అవసరాల కోసం నిత్యం వాహనాల్లో రాకపోకలు సాగిస్తున్నారు. వీరితో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన వారు కూడా ఇటీవల ట్రాలీలు, వ్యాన్లు, లారీలతో ప్రయాణిస్తున్నారు. డ్యాం ద్వారాల వద్ద కాపలాగా ఉన్న సెక్యూరిటీ సిబ్బందిపై గేట్లు తెరవాలంటూ ఒత్తిడి తెస్తున్నారు. పైగా ఇటీవల డ్యాంకు ఇరువైపులా కరకట్టలపై తారు రోడ్డు నిర్మించారు. దీంతో రెండు జిల్లాల మధ్య రాకపోకలు మరింత సులువయ్యాయి. ఇది ప్రాజెక్టు అధికారులతో పాటు సిబ్బందికి తలనొప్పిగా మారింది. పైగా డ్యాంపై ఉన్న సిమెంటు రహదారి కూడా పాడవుతోంది. డ్యాం రక్షణ, భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని భావించిన అధికారులు భారీ వాహనాల రాకపోకలకు చెక్ పెట్టాలని నిర్ణయించారు. డ్యాంకు ఇరువైపులా ద్వారాల వద్ద రహదారిపై ఇనుప పైపులను అడ్డుగా అ మర్చి వెల్డింగ్‌తో బిగించారు. శాశ్వత నియంత్రణ చర్యలు చేపట్టారు. దీంతో ద్విచక్రవాహనాలు, ఆటో లు, కార్లు మినహా భారీ వాహనాలు ఏవి కూడా ఎల్లంపల్లి డ్యాం రహదారి మీదుగా రాకపోకలు సాగించే వీల్లేకుండా పోయింది.

# సెస్ సొంత భవనానికి ముందడుగు!



బోయినపల్లి:సెస్ విద్యుత్తు వినియోగదారుల సేవా కేంద్రానికి ఇరవై ఏళ్ల క్రితం నిర్మించిన భవనం వినియోగించకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది. మరోవైపు పాలకులు, అధికారులు సెస్ సొంత భవనంపై దృష్టి సారించకపోవడంతో ఏళ్లుగా కార్యాలయాన్ని అద్దె ఇంటిలో అరకొర వసతుల మధ్య కొనసాగిస్తున్నారు. ఈ బాధలు తీరేలా సెస్ నూతన భవన నిర్మాణానికి ముందడుగు పడింది. బోయినపల్లి సెస్ పరిధిలో మండలంలోని ఇరవై మూడు గ్రామాలు, జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని నల్లగొండ, తిప్పాయపల్లి గ్రామాలు ఉన్నాయి. బోయినపల్లి, విలాసాగర్, వెంకట్రావుపల్లి, కోరెం, స్తంభంపల్లి, మల్కాపూర్ గ్రామాల్లో విద్యుత్తు ఉప కేంద్రాలు ఉన్నాయి. అన్ని రకాల సర్వీసులు (వ్యవసాయ, గృహ, వాణిజ్యం ఇతరత్రా కలిపి) సుమారు 22 వేలు, విద్యుత్తు నియంత్రికలు 412, సింగిల్ ఫేజ్ నియంత్రికలు 227 ఉన్నాయి. సెస్ కార్యాలయానికి బోయినపల్లి నుంచి వేములవాడ వెళ్లే దారిలో ఇరవై ఏళ్ల క్రితం సుమారు రూ.1.20 లక్షలతో పక్కా భవనం నిర్మించారు. ఈ భవనం గ్రామానికి దూరంగా ఉందన్న కారణంతో అప్పట్లో అధికారులు అక్కడ విధులు నిర్వర్తించడానికి వెళ్లలేదు. గ్రామంలోనే ఓ ఇంటిని అద్దెకు తీసుకొని కార్యాలయం నిర్వహిస్తున్నారు. ఫలితంగా సొంత భవనం నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరింది. భవనం బీటలు వారి ఫ్లోరింగ్ ధ్వంసమైంది. ఇటు ప్రస్తుతం ఉన్న కార్యాలయం వర్షానికి ఊరుస్తోంది. గదులు ఇరుకుగా ఉన్నాయి. సమావేశాలు నిర్వహించడానికి, సామగ్రి, ఫైల్లు భద్రపర్చడానికి సరైన స్థలం లేదని సిబ్బంది పేర్కొంటున్నారు. సెస్ కార్యాలయానికి నూతన భవనం నిర్మించాలని ఏళ్లుగా వినియోగదారులు, స్థానికుల నుంచి డిమాండ్ ఉంది. ఈ మేరకు శిథిలావస్థకు చేరిన భవనం కూల్చివేత పనులను రెండు రోజుల క్రితం ప్రారంభించారు. నూతన భవన నిర్మించడంలో భాగంగా పాత భవనం కూల్చివేత పనులు చేపట్టినట్లు తెలుస్తోంది. నూతన భవన నిర్మాణానికి అంచనాలు రూపొందించాల్సి ఉంది. ప్రస్తుతం ఉన్న భవనం పక్కనే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ఎదురుగా వ్యవసాయ మార్కెట్ ఉంది. రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం అక్కడే చేపట్టనున్నారు. సెస్ కార్యాలయానికి సొంత భవనం నిర్మిస్తే వినియోగదారులకు, అధికారులకు ఇబ్బందులు తొలగుతాయని పలువురు పేర్కొంటున్నారు. సెస్ కార్యాలయానికి నూతన భవనాన్ని త్వరలోనే నిర్మించేందుకు చర్యలు చేపడుతాం. గతంలో నిర్మించిన భవనం వినియోగంలో లేకపోవడంతో శిథిలావస్థకు చేరింది. ఆ భవనం కూల్చివేత పనులు కొనసాగుతున్నాయి. సెస్ విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తున్నాం. ఏమైన ఇబ్బందులుంటే దృష్టికి తీసుకొస్తే పరిశీలించి పరిష్కరిస్తాం.

# అప్రోచ్ రహదారి నిర్మాణం లేక నిరుపయోగం



సుల్తానాబాద్ :రెండు జిల్లాలను అనుసంధానించే మార్గం.. దశాబ్దాల కల నెరవేరుస్తూ వాగుపై వంతెన నిర్మాణం పూర్తయింది.. ఇక రాకపోకలకు కష్టాలు తీరాయనుకున్న ఇరు ప్రాంతాల ప్రజల ఆశలు అడియాశలే అయ్యాయి. పాలకులకు పట్టింపు లేకపోవడంతో వారధి ప్రారంభానికి నోచుకోవడం లేదు.సుల్తానాబాద్ మండలం నీరుకుళ్ల.. మానకొండూర్ మండలం వేగురుపల్లి గ్రామాల మధ్య మానేరు వాగుపై వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రతిపాదనల మేరకు ప్రభుత్వం సుమారు రూ.40 కోట్లు మంజూరు చేసింది. 2016లో నాటి మంత్రి ఈటల రాజేందర్ శంకుస్థాపన చేశారు. వివిధ దశల్లో పనులు జరగగా మూడేళ్ల కిందట పూర్తయ్యాయి. వంతెనకు ఇరువైపులా అప్రోచ్ రోడ్ల నిర్మాణం ప్రారంభం కాలేదు. ఈ రహదారుల నిర్మాణానికి అవసరమైన 10 ఎకరాల భూమి కోసం సంబంధిత అధికారులు అంచనాలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపించారు. భూ సేకరణ జరగకపోవడంతో కార్యరూపం దాల్చడం లేదు. నీరుకుళ్ల, వేగురుపల్లి మధ్య మానేరుపై నిర్మించిన వంతెనతో ఇటు పెద్దపల్లి, అటు జమ్మికుంట, హన్మకొండ, వరంగల్, తదితర ప్రాంతాల ప్రజల రాకపోకలకు దూరాభారం తగ్గుతుంది. రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి తదితర కోల్‌బెల్ట్ ప్రాంతాల నుంచి మానకొండూర్, జమ్మికుంట, హుజూరాబాద్, హన్మకొండ పట్టణాలకు వెళ్లే వారికి వ్యయ ప్రయాసలు తగ్గుతాయి. ఈ వంతెన అందుబాటులోకి వస్తే సుల్తానాబాద్ నుంచి కరీంనగర్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా సుమారు 50 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. నీరుకుళ్ల భూనీల సమేత రంగనాయకస్వామి ఆలయం ఆధ్యాత్మిక, పర్యాటక ప్రాంతంగా ప్రాచుర్యం పొందింది. శ్రావణమాసం తదితర ప్రత్యేక సందర్భాల్లో ప్రజలు ఇక్కడ వన భోజనాలు చేసుకొని కుటుంబ సమేతంగా ఆహ్లాదకరంగా గడిపేస్తారు. రెండేళ్లకోసారి ఇక్కడ జరిగే సమ్మక్క–సారలమ్మ జాతర ఎంతో ప్రసిద్ధి. వంతెనతో పాటు ఇక్కడ నిర్మించిన చెక్‌డ్యాంలో బోటింగ్ సౌకర్యం కల్పిస్తే పర్యాటక కేంద్రంగా అభివృద్ధి జరుగుతుంది. వంతెనకు ఇరువైపులా అప్రోచ్ దారులు నిర్మించే చోట రైల్వే పైవంతెన, హైటెన్షన్ విద్యుత్తు తీగలు అడ్డంకిగా మారాయి. అప్రోచ్ రహదారి ఎత్తు పెంచడానికి హైటెన్షన్ విద్యుత్తు తీగలు అడ్డుగా ఉన్నాయి. ప్రస్తుత రహదారికి సమాంతరంగా అప్రోచ్ రోడ్డు నిర్మిస్తే రైల్వే పైవంతెనలతో భారీ వాహనాలు రాకపోకలు సాగించలేని పరిస్థితి. సంబంధిత అధికారులు పెద్దపల్లి–కరీంనగర్ రైల్వేలైను పైవంతెన నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపడితే భవిష్యత్తు రాకపోకలు సుగమం అవుతాయని స్థానికులు కోరుతున్నారు.

# కార్మికుల దుస్తులకూ పైసల్లేవ్!




జగిత్యాల :రాత్రనకా.. పగలనకా.. రహదారులు శుభ్రం చేసి మురుగు తొలగించి పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దే కార్మికుల కనీస అవసరాలు సైతం పురపాలక సంఘం పక్కనపెట్టింది. పట్టణానికి మంత్రులు, ఇతర ముఖ్య నాయకులెవరొచ్చినా పరిసరాలను సుందరంగా మలిచే కార్మికుల కష్టాన్ని పాలకులు సైతం గుర్తించడంలేదు. జగిత్యాల బల్దియాలో 35 శాశ్వత, 261 మంది తాత్కాలిక పారిశుద్ధ్య కార్మికులున్నారు. చెత్తసేకరణ, రహదారులు శుభ్రత, మురుగుకాల్వలు శుభ్రం చేయడం, వాహన చోదకులుగా వీరంతా సేవలందిస్తున్నారు. ఈ నేపథ్యంలో కార్మికుల ఆరోగ్య, సంరక్షణ దృష్ట్యా ప్రభుత్వం వీరికి ఏడాదికోసారి రెండు జతల దుస్తులు, 6 నెలలకోసారి అప్రాన్లు, పాదరక్షలు, బూట్లు, సబ్బులు, నూనెలు ఏడాదికోమారు పంపిణీ చేయాల్సి ఉంటుంది. రెండేళ్లుగా కార్మికులకు నామమాత్రంగా అందజేసి పాలకులు వదిలేస్తున్నారు. కార్మికులకు ప్రమాదాల బారి నుంచి రక్షణనిచ్చే ఆర్పాన్లు 6 నెలలకోసారి ఇవ్వాల్సి ఉంటుంది. గతంలో ఇచ్చిన ఆర్పాన్లు మూడు రోజులకే చిరిగిపోవడం వివాదాస్పదమైంది. చీపుర్లు సైతం నెలకు రెండుసార్లు ఇవ్వాల్సి ఉండగా 4 నెలలకు ఒక జత ఇచ్చారు. చేతులకు గ్లౌజులు సైతం అవసరం మేరకు పంపిణీ చేయడంలేదని చేతులతోనే మురుగు తొలగించాల్సి వస్తోందని కార్మికులు వాపోతున్నారు. ఏడాది పొడవునా సబ్బులు, నూనెలు పంపిణీ చేయాల్సి ఉండగా వాటి ఊసే ఎత్తడం లేదని కార్మికులు చెబుతున్నారు. వివిధ రకాల వ్యర్థాలు తొలగించిన వెంటనే సబ్బు, నూనె రాయడం ద్వారా ఇన్‌ఫెక్షన్లు దరిచేరకుండా ఉండేందుకు వీటిని అందజేయాల్సి ఉంటుంది. కానీ ఏడాదికోసారి కంటితుడుపుగా ఓ కార్యక్రమం ఏర్పాటు చేసి పది మందికి వీటిని అందజేసి పాలకులు ప్రచారం చేసుకుంటున్నారు. కార్మికుల దుస్తుల జాప్యంపై 'న్యూస్‌టుడే' పారిశుద్ధ్య అధికారి బాల ఎళ్లం వివరణ కోరగా ఆయన పొంతనలేని సమాధానాలిచ్చారు. ఓ సారి తాను నెల రోజులుగా సెలవులో ఉన్నానని తనకు తెలియదని చెప్పారు. మరోసారి ఫైలుచూసి జాప్యం ఎందుకు జరిగిందో చెబుతానని అందరికీ దుస్తులు అందజేస్తామని చెప్పుకొచ్చారు. ఆరు నెలల క్రితం ప్రభుత్వం టెస్కో ద్వారా బల్దియాలోని 261 మంది కార్మికులకు 522 జతల బట్టను అందజేసింది. దుస్తుల కుట్టుకూలీ కింద ఒక్కో జతకు రూ.190 ప్రభుత్వం భరిస్తుంది. మార్కెట్లో కూలీ ధరలు అధికంగా ఉన్నందున స్థానికంగా దర్జీల నుంచి కొటేషన్లు తీసుకుని తక్కువగా కోట్ చేసిన వారికి దుస్తులు కుట్టే బాధ్యత అప్పగించాలి. ఇందుకు అయ్యే అదనపు ఖర్చు మునిసిపాలిటీ భరించాల్సి ఉంటుంది. కానీ ఇక్కడ అధికారులు ఏకపక్షంగా ఎలాంటి కొటేషన్లు తీసుకోకుండా పురపాలక తీర్మానం సైత లేకుండా ఓ దర్జీకి రూ.350 చొప్పున జత కుట్టి ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. రూ.1.82 లక్షలు కూలీకి చెల్లించాల్సి రావడంతో ఈ బిల్లును గత కమిషనర్ స్వరూపరాణి వద్దకు పంపగా పాలకవర్గం తీర్మానం లేకపోవడం తన దృష్టికి సైతం తీసుకురాకుండా అంతపెద్ద మొత్తం చెల్లించేది లేదంటూ ఆమె తిరస్కరించారు.

# తొలగనున్న రైలు గేటు కష్టాలు



పెద్దపల్లి : రైలు గేటు సమస్యలకు ముగింపు పలికేలా పెద్దపల్లి పట్టణ శివారులో చేపట్టిన పైవంతెన(ఆర్వోబీ) పనులు చురుగ్గా సాగుతున్నాయి. రూ.119.50 కోట్లతో చేపట్టిన కూనారం ఆర్వోబీ నిర్మాణం పనులను కొద్ది నెలల కిందట రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రారంభించారు.రైల్వే శాఖ అయిదేళ్ల కిందట ఆర్వోబీ నిర్మాణానికి నిధులు మంజూరు చేసినా రాష్ట్ర ప్రభుత్వ వాటా విడుదలలో జాప్యం కారణంగా పనులు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. నాలుగు నెలల కిందట మొదలైన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు తరచూ పర్యవేక్షిస్తున్నారు. ఆర్వోబీ అందుబాటులోకి వస్తే పెద్దపల్లి నుంచి కాల్వశ్రీరాంపూర్ మీదుగా జమ్మికుంట, వరంగల్ ప్రాంతాలకు దూరం తగ్గుతుంది. అలాగే ముత్తారం మీదుగా మంథనికి అదనపు రహదారి అందుబాటులోకి వస్తుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వాసులకు పెద్దపల్లి పట్టణం చేరువవుతుంది. కాజీపేట, బల్హార్ష సెక్షన్లలో నిత్యం 200 రైళ్లు రాకపోకలు సాగిస్తాయి. ప్రతి 15 నిమిషాలకు ఒక సారి రైలు గేటు మూయాల్సిన పరిస్థితి. ఇలా మూసిన ప్రతిసారీ కనీసం 20 నిమిషాల వరకు గేటు తెరిచే పరిస్థితి ఉండదు. ఇటీవల మూడో లైను పూర్తి కావడంతో రైళ్ల ఫ్రీక్వెన్సీ(వేగం) పెరగగా రైళ్ల సంఖ్య కూడా మరింత పెరిగే అవకాశముంది. ఇలాంటి పరిస్థితుల్లో లెవల్ క్రాసింగ్(రైలు గేట్లు) నిర్వహణ నుంచి తప్పుకునేలా రైల్వే శాఖ చర్యలు చేపడుతోంది. ఇందుకోసం గ్రామంలో ఆర్వోబీ లేదా ఆర్‌యూపీ(రైల్వే అండర్ పాస్)లను నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందిస్తోంది. ఇప్పటికే పెద్దపల్లి జిల్లా పరిధిలో 6 ఆర్వోబీలు, 3 అండర్ పాసులకు కేంద్రం అనుమతినిచ్చింది. వీటి నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం వాటా కేటాయించిన తర్వాతే పనులు ప్రారంభమవుతాయి. పెద్దపల్లిలోని కూనారం ఆర్వోబీతో పాటు రైల్వేస్టేషన్ సమీపంలో గౌరెడ్డిపేట మార్గంలో మరో ఆర్వోబీకి కేంద్రం నిధులు విడుదల చేసింది. పెద్దపల్లిలో పెరుగుతున్న పట్టణీకరణ నేపథ్యంలో రైల్వే ట్రాక్ అవతలి వైపు మరింత వేగంగా చేరుకునేందుకు రెండు పడక గదుల ఇళ్ల సముదాయం నుంచి నారాయణస్వామినగర్ వైపు అండర్ పాస్ నిర్మాణానికి చేసిన ప్రతిపాదనలకు రైల్వే శాఖ అనుమతించింది. కొలనూరు, ఓదెల, పొత్కపల్లి, తారకరామనగర్, పెద్దంపేట వద్ద ఆర్వోబీలు కొత్తపల్లి, చీకురాయి, హరిపురం, కన్నాల వద్ద ఆర్‌యూపీలు మంజూరు చేశారు. అందుగులపల్లి, గొల్లపల్లి గ్రామాల వద్ద ఆర్వోబీ లేదా ఆర్‌యూపీల నిర్మాణలను అనుమతినిస్తే జిల్లాలో రైల్వే గేట్లు ఎత్తేయడానికి అవకాశం ఏర్పడుతుంది.

# ప్రమాదాల ముప్పు.. అప్రమత్తతతోనే అదుపు



భైంసా :గత నెలలో భైంసా పురాణాబజార్‌లోని ఓ ఇంటి పై అంతస్తులో దంపతులు చీరల దుకాణం నిర్వహిస్తున్నారు. ఉదయం వారు ఇంట్లో ఉండగానే పైన దుకాణంలో విద్యుదాఘాతం సంభవించి రూ.20 లక్షల ఆస్తి కాలి బూడిదైంది. నిప్పు అంటుకుంటే విడవదు. దానిని అదుపు చేసేలోపే నష్టం జరిగిపోతుంది. జిల్లాలో రెండు నెలల్లోనే పది వరకు అగ్ని ప్రమాదాలు సంభవించి రూ.లక్షల ఆస్తులు అగ్నికి ఆహుతయ్యాయి. నిత్యావసర వస్తువులు, దుస్తులు, విలువైన వస్తుసామగ్రి, నగదు కాలి బూడిదై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలు రోడ్డు మీద పడుతున్నాయి. అగ్ని ప్రమాదాలు పరిశీలించినపుడు మానవ తప్పిదాలే ఎక్కువగా ఉంటాయి. గతంలో వంట చెరకు వినియోగం, కొవ్వొత్తులు, నూనెతో దీపాలు వెలిగించినపుడు ఏమరపాటు, అజాగ్రత్తతో ప్రమాదాలు జరిగేవి. ఇటీవల కాలంలో అధునాతనంగా భవనాలు నిర్మించుకుంటున్నా ప్రతి అవసరానికి విద్యుత్తు వినియోగంతో ముడిపడి ఉంది. వంటగ్యాస్ ఉపయోగిస్తున్నారు. ఇటీవల చోటుచేసుకున్న అగ్ని ప్రమాదాల్లో విద్యుదాఘాతం, వంటగ్యాస్ లీకేజీ, సిలిండర్లు పేలిపోవడంతో జరిగినవేనని చెబుతున్నారు. తానూరు మండలం బెల్తరోడాలో ఇంటి యజమానులు పనుల కోసం వేరే గ్రామానికి వెళ్లగా అగ్నిప్రమాదం సంభవించి రూ.13 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు బాధితులు వాపోయారు. విద్యుదాఘాతంతో ఈ ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. కుభీరు మండలం గొడిసెరాలో సాహెబ్‌రావు ఇంట్లో విద్యుదాఘాతంతో రాత్రి చోటుచేసుకున్న అగ్ని ప్రమాదంలో పత్తి, నగదు, విలువైన వస్తుసామగ్రి కాలిపోయి రూ.10 లక్షల ఆస్తినష్టం వాటిల్లింది. సారంగాపూర్ మండలంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో వంటగ్యాస్ సిలెండర్ పేలి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. వివాహానికి ముందే జరగడంతో పెనుప్రమాదం తప్పింది. కుంటాల మండలం ఓలాలో విద్యుత్తు సరఫరాలో హెచ్చుతగ్గుల కారణంగా విద్యుదాఘాతంతో గంగుల ముత్తన్న ఇంట్లో నిప్పు రాజుకొని మంటలు చెలరేగాయి. ప్రమాదాన్ని గమనించి అరికట్టేలోపే ఆ ఇంట్లోని వంట సామగ్రితోపాటు గృహోపకరణాలు, దుప్పట్లు, పరుపులు, దుస్తులు, బియ్యం మంటల్లో కాలిపోయి రూ.1.50లక్షల ఆస్తి నష్టం వాటిల్లింది.

# చిలుకల భీమన్న ఆలయంలో విగ్రహాలకు నిప్పు



ఆదిలాబాద్: బెజ్జూరు మల్లన్నగుట్ట, చింతలమానెపల్లి మండలంలోని ముసలమ్మ ఆలయంలో విగ్రహాలను ధ్వంసం చేసిన ఘటనలు మరువకముందే మరో ఆలయంలో నిప్పు పెట్టిన ఉదంతం చోటుచేసుకుంది. చింతలమానెపల్లి మండల కేంద్రంలోని దుబ్బ గూడేంలోని పురాతన చిలుకల భీమన్న ఆలయంలో గుర్తుతెలియని దుండగులు ఆలయంలోని విగ్రహాలకు నిప్పుపెట్టారు. ఆలయం నుంచి పొగలు రావడాన్ని గమనించిన స్థానికులు అక్కడికి చేరుకున్నారు. విగ్రహాలు మంటల్లో కాలిపోతుండటంతో ఆర్పేందుకు ప్రయత్నించారు. నిందితుల కోసం చుట్టుపక్కల గాలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిల్లాలో పలు ఆలయాల్లో మూడు రోజులుగా విధ్వంసం సృష్టిస్తున్న నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు ప్రకటించారు. ఎస్సై విజయ్ తెలిపిన వివరాల ప్రకారం.. చింతలమానెపల్లి మండలంలోని బాలాజీ అనుకోడ సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఓ వ్యక్తి శాలువా కప్పుకొని అనుమానాస్పదంగా వెళుతున్నట్లు కనిపించాడన్నారు. పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా.. పట్టుకొని విచారించామన్నారు. మూడు రోజులుగా బెజ్జూరు, చింతలమానెపల్లి మండలాల్లో ఆలయాల్లో విగ్రహాలను ధ్వంసం చేసింది తానేనని ఒప్పుకున్నట్లు ప్రకటించారు. నిందితుడు తాళ్లపల్లి వెంకటేశ్ తల్లి, తండ్రి చిన్నప్పుడే విడిపోగా.. తల్లి, అక్క, తమ్ముడితో కలిసి బెజ్జూరు మండలంలోని సలుగుపల్లి గ్రామంలో నివాసముంటున్నారు. కొన్నేళ్ల క్రితం అతని తమ్ముడు అనారోగ్యంతో బాధపడుతుండగా.. పెద్దలు వివిధ దేవుళ్లను మొక్కుకున్నారు.

## జోషీమఠ్‌పై అత్యవసర

# విచారణకు సుప్రీం నిరాకరణ

డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లోని జోషీమఠ్ పట్టణంలో ఇండ్లు కుంచించుకుపోతున్న విషయం తెలిసిందే. ఇండ్లు, హోటళ్లు, పలు కట్టాల్లో పగులు వస్తున్నాయి. దీంతో కొన్ని ప్రమాదకర కట్టడాలను తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో జోషీమఠ్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే అత్యవసర విచారణ విజ్ఞప్తిని సుప్రీం తిరస్కరించింది. ఈ కేసును జనవరి 16వ తేదీ విచారించనున్నట్లు ఇవాళ కోర్టు చెప్పింది. ముఖ్యమైన ప్రతి అంశంపై సుప్రీంకు రావాల్సిన అవసరం లేదని, ఆ అంశాలపై ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన వ్యవస్థలు పనిచేస్తున్నాయని కోర్టు తెలిపింది. సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారిస్తున్నది. జోషీమఠ్ విషయంలో అత్యవసర విచారణ చేపట్టాలని స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతి పిటిషన్ దాఖలు చేశారు.జోషీమఠ్ వాసులకు తొందరగా ఆర్థిక సాయం చేయాలని, నష్టపరిహారం ఇవ్వాలని ఆ పిటిషన్‌లో డిమాండ్ చేశారు. జోషీమఠ్‌లో సుమారు 17 వేల జనాభా ఉంటుంది. ఉత్తరాఖండ్‌లోని ఛమోలీ జిల్లాలో ఈ పట్టణం ఉంది. ఇది



సముద్రమట్టానికి 1800 మీటర్ల ఎత్తులో ఉంటుంది. బద్రీనాథ్, హేమకుండ్ సాహిబ్‌లకు వెళ్లే యాత్రికులు ఈ పట్టణంలోనే బస చేస్తారు.ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని జోషిమఠ్ పట్టణంలో ఇండ్ల కూల్చివేతను అధికారులు ప్రారంభించారు. శాస్త్రవేత్తల పర్యవేక్షణలో సురక్షితం కాని నిర్మాణాలను కూల్చివేయాలని ఉత్తరాఖండ్ రాష్ట్ర



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ సందు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు అధికారులు చర్యలు చేపట్టారు. పగుళ్లు ఏర్పడిన ఇళ్లు, హోటళ్లను నేలమట్టం చేస్తున్నారు. జోషిమఠ్ కుంగిపోయే, కొండ చరియలు విరిగిపడే ప్రాంతంగా అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. పట్టణంలో మొత్తంగా దాదాపు 4,500 భవనాలు ఉండగా ఇప్పటివరకు 678 భవనాలకు పగుళ్లు ఏర్పడ్డాయని, ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెప్తున్నారు. భూమి దిగబడటంతో జోషిమఠ్‌లో భవనాలు బీటలు వారుతున్నట్లు తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న భవనాలకు అధికారులు సీల్ వేశారు. ఇప్పటికు 4000వేల మందికిపైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఎముకలు కొరికే చలికాలంలో జోషిమఠ్ వాసులు వారి ఇళ్ల నుంచి బయటకు వచ్చి తాత్కాలిక ఆశ్రమాలకు వెళ్లారు. మరోవైపు పగుళ్లు ఏర్పడిన ఇండ్లలో నివసిస్తున్న వారు వాటిని వదిలేసి వేరే ఇండ్లలో అద్దెకు ఉండాలని, ఇందుకు గాను 6 నెలల పాటు నెలకు రూ.4,000 చొప్పున అద్దె చెల్లిస్తామని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్నది. ప్రఖ్యాత స్కీయింగ్ పర్యాటక ప్రదేశం అవులీ కూడా ఇక్కడే ఉంది. జోషీమఠ్‌లో ఉన్న పరిస్థితిపై సమీక్ష నిర్వహించేందుకు రక్షణశాఖ సహాయ మంత్రి అజయ్ భట్ అక్కడకు చేరుకున్నారు. ఆ పట్టణంలో ఉన్న ఆర్మీ బేస్ గురించి ఆయన చర్చిస్తున్నారు. స్థానిక ప్రభుత్వ అధికారులతో మంత్రి సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

# ఆర్భాటం సరే.. బకాయిల మాటేమిటి?

## - పెండింగ్‌లో పవర్‌లూం విద్యుత్ సబ్సిడీ
## - తేలని పంచాయతీల పాత బకాయిలు

సిరిసిల్ల :సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘం పేరు గొప్ప ఊ రు దిబ్బ అన్నట్లుగా తయారైంది. సెస్ పాలకవర్గాల పదవుల కోసం చూపిన శ్రద్ధ సంస్థకు రావాల్సిన బకాయిలు వసూలు చేయడంలో చూపడం లేదని వినియోగదారులు విమర్శిస్తున్నారు. ఇటీవల ఎన్ని కల్లో అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులు సెస్ పరిధిలోని 15 స్థానాల్లో గెలుపొందడానికి అన్ని ప్రయోగాలు చేశారు. పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే తారకరామారావు సిరిసిల్లలో ముఖ్య నాయకులకు మార్గనిర్దేశం చేశారు. టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సెస్ ఓటర్లతో మాట్లాడి గెలుపు బాటలు వేయడానికి దోహదపడ్డారు. పదవులు దక్కించుకున్న వారు సెస్‌కు రావాల్సిన బకాయిల వసూలుపై దృష్టిసారించకపోవడంపై ట్క వినియోగదారుల నుంచి నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. మరోవైపు సెస్‌లో అవినీతి ఆరోపణలపై విచారణ జరపాలనే డిమాండ్ కూడా ముందుకొచ్చింది. నూతనంగా ఎన్నికైన సెస్ చైర్మన్ చిక్కాల రామారావుతోపాటు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.సిరిసిల్ల సెస్ ప్రధాన కార్యాలయం ఆవరణలో పురపాలక, ఐటీ శాఖ మంత్రి కే తారకరామారావు సమక్షంలో ప్రమాణస్వీకారోత్సవం నిర్వహించడానికి సర్వం సిద్ధం చేశారు. జిల్లాలో 1970లో 420 సర్వీసులతో ప్రారంభమైన సహకార విద్యుత్ సరఫరా సంఘంలో ప్రస్తుతం 2 లక్షల 70 వేల 545 మంది సభ్యులు ఉన్నారు. గృహ కనెక్షన్లు 1,67,984, వాణిజ్య కనెక్షన్లు 16,974, పరిశ్రమల కనెక్షన్లు 1394, పవర్‌లూం కనెక్షన్లు 5,635, వ్యవసాయ కనెక్షన్లు 74,391, గ్రామ పంచాయతీ వాటర్ కనెక్షన్లు, విద్యుత్ దీపాల కనెక్షన్లు 3,118, దేవాలయాలు, పాఠశాలలు, ప్రభుత్వం కార్యాలయాల కనెక్షన్లతో విద్యుత్ రంగంలో సెస్ ప్రత్యేకతను సాధించింది. దాదాపు రూ.200 కోట్ల ఆస్తులతో లాభాల బాటలో వెళ్తున్నా ప్రభుత్వం, వినియోగదారులు, వివిధ సంస్థలు చెల్లించాల్సిన బకాయిలు గుదిబండగా మారాయి.



సర్కారు నుంచి రావాల్సిన బకాయిలే రూ. 214.64 కోట్లు ఉన్నాయి. ఇందులో సిరిసిల్ల మరమగ్గాల పరిశ్రమకు 50 శాతం సబ్సిడీ బకాయిలు రూ.42.01 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు ఉండగా వీటికి సంబంధించిన నీటిసరఫరా, వీధి దీపాలకు సంబంధించి 31 జూన్ 2020 నాటికి రూ.159.76 కోట్లు బకాయిలు పేరుకుపోయాయి. ప్రభుత్వం వీటిని పెండింగ్‌లో ఉంచి పల్లె ప్రగతి, ఆర్థిక సంఘం నిధుల నుంచి విద్యుత్ బకాయిలను చెల్లిస్తూ వస్తోంది. ప్రస్తుతం 2020 ఆగస్టు 2022 వరకు రూ.5.18 కోట్లు మళ్లీ పేరకుపోయాయి. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, దేవాలయాలు, 1049 ఉండగా వీటికి సంబంధించి రూ.3.07 కోట్లు బకాయిలు రావాల్సి ఉంది. సిరిసిల్ల వేములవాడ మున్సిపాలిటీ నుంచి రూ.1.40 కోట్లు బకాయిలు ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీలకు రూ.3.22 కోట్ల బకాయిలు రావాల్సి ఉండగా డిసెంబరు 29, 2022న రూ.4.90 కోట్లు విడుదల చేస్తూ జీవో జారీ చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ప్రభుత్వానికి అందిస్తే నిధులను విడుదల చేయనున్నారు. జిల్లాలో సెస్ వినియోగదారులనుంచి వివిధ కనెక్షన్లకు సంబంధించి రూ.67.46 కోట్ల బకాయిలు రావల్సి ఉంది. ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నా వ్యవసాయ దారుల నుంచి సర్వీస్ రుసుము నుంచి రావాల్సిన బకాయిలు రూ.7.63 కోట్లు ఉన్నాయి. గృహాలకు సంబంధించి రూ.28.70 కోట్లు, కమర్షియల్‌కు సంబంధించి రూ.9.66 కోట్లు, పరిశ్రమలకు సంబంధించి రూ.4.71 కోట్లు, మరమ గ్గాల పరిశ్రమ నుంచి రూ.2.30 కోట్లు బకాయిలు రావాల్సి ఉంది. కొత్త పాలకవర్గమైనా బకాయిలపై దృష్టి సారిస్తుందని భావిస్తున్నారు.

# సంక్షోభంలో పాక్..!

ఇస్లామాబాద్: దాయాది దేశం పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభం లో కూరుకుపోతోంది. విదేశీ మారక నిల్వలు ప్రమాదకర స్థాయిలో పడిపోతున్నాయి. ప్రస్తుతం అవి 5.8 బిలియన్ల డాలర్లకు తగ్గి, ఎనిమిదేళ్ల కనిష్ఠానికి చేరాయి. మూడు వారాల దిగుమతులకే సరిపోనున్నాయని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ నివేదిక వెల్లడిస్తోంది. దీనిపై ఆ దేశ ఆర్థిక మంత్రి ఇషాఖ్ దార్ స్పందించారు. తమ దేశం దివాళా తీయదని, ఈ పరిస్థితికి ఇమ్రాన్ ఖాన్ నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలే కారణమని నిందించారు. అయితే ఆర్థిక నిపుణుల అంచనాలు మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. పాక్ ఆర్థిక వ్యవస్థ దివాళాకు దగ్గరగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక అక్కడ గోధుమల కొరత వల్ల అందరికి పిండి అందుబాటులో ఉండటం లేదు. సబ్సిడీలో లభించే గోధుమ పిండి కోసం వేలాది మంది ప్రజలు గంటల కొద్దీ వేచి చూడాల్సి వస్తోంది. దాంతో ఖైబర్ ఫంక్తుఖ్వా, సింధ్, బలూచిస్థాన్ వంటి ప్రాంతాల్లో తొక్కిసలాట జరిగినట్లు వార్తలు వచ్చాయి. రేషన్ దుకాణాల వద్ద తోపులాటలు సర్వసాధారణమైనట్లు ఓ మీడియా కథనం పేర్కొంది. భద్రతా బలగాల పహారాలో పిండిని పంపిణీ చేసేందుకు వాహనాలు వస్తున్నాయి. వాటి చుట్టూ జరిగే తోపులాటలు తీవ్ర గందరగోళ పరిస్థితులకు దారితీస్తున్నాయి. ఉద్రిక్తతల కారణంగా కొందరు ప్రాణాపాయ స్థితిలోకి జారుకుంటున్నారు. ఇటీవల సింధ్ ప్రావిన్స్‌లోని ఒక దుకాణంలో పిండి తక్కువగా ఉండటంతో తొక్కిసలాట జరిగింది. దాంతో ఒక వ్యక్తి మృతి చెందాడు. తన ఆరుగురు సంతానం ఆకలి తీర్చేందుకు ప్రయత్నించి



చివరికి ప్రాణాలు కోల్పోవడం తీవ్రంగా కలచివేసింది. ఈ సంక్షోభం వేళ.. గోధుమలు, పిండి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. కేజీ పిండికి రూ.150కిపైగా చెల్లించాల్సి వస్తోంది. మరో వైపు ఇదే అదనుగా మిల్లు యజమానులు ధరలు పెంచుతున్నారు. కొన్నిచోట్ల 20 కేజీల పిండి ధర రూ.3,000కు చేరుకుంది. పాక్ చరిత్రలోనే ధరలు ఈ స్థాయికి పెరగడం ఇదే మొదటిసారి. బలూచిస్థాన్‌లో గోధుమల నిల్వలు నిండుకున్నాయని, తక్షణమే 4,00,000 బస్తాలు కావాలని అక్కడి మంత్రి వెల్లడించడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రస్తుత ఆహార సంక్షోభానికి గతేడాది వరదలు కూడా కారణం. పాక్ చరిత్రలోనే అవి అత్యంత దారుణమైన వరదలని ప్రపంచ వాతావరణ సంస్థ (డబ్ల్యూఎంఓ) పేర్కొంది. దేశవ్యాప్తంగా లక్షలాది మంది నిరాశ్రయులయ్యారు. ముఖ్యంగా వ్యవసాయంపై తీవ్ర ప్రభావం పడింది.

# త్వరలో జాతీయ రహదారి పనులు



హుజూరాబాద్, : కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-563) రోడ్డు పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్ క్యాంపులు ఏర్పాటు చేస్తున్నారు. రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం చెల్లిస్తున్నారు. హుజూరాబాద్ ప్రాంతం నుంచి వెళ్తున్న నేషనల్ హైవే బైపాస్ సర్వే పనులు ఎప్పుడో పూర్తయ్యాయి. సర్వే జరిగిన రైతులకు డబ్బులు వారి ఖాతాల్లో జమ చేస్తున్నారు. హుజూరాబాద్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని శంకరపట్నం, హుజూరాబాద్ మండలాలు వస్తాయి. భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం 50 కోట్ల రూపాయలు మంజూరు చేసింది. హుజూరాబాద్, శంకరపట్నం మండలాల్లో 26.13 కిలో మీటర్లలో జాతీయ రహదారి ఉంది. ఇందులో 10 గ్రామాలుండగా, 890 మంది రైతులు భూములు కోల్పోతున్నారు. ఇప్పటి వరకు సగం మంది రైతులకు రెవెన్యూ డివిజన్ కార్యాలయం నుంచి 36.74 కోట్ల రూపాయలు చెల్లించారు. మొదట్లో హుజూరాబాద్ డివిజన్‌లోని రైతులు బైపాస్‌కు భూములు ఇవ్వమని ధర్నాలు, రాస్తారోకోలు చేశారు. ఆర్డీవోకు వినతి పత్రాలు సమర్పించారు. చివరికి అధికారులు పోలీసులతో సర్వే పనులు పూర్తి చేసి, ప్రభుత్వానికి నివేదిక పంపించారు. దీని ఆధారంగా భూములు కోల్పోతున్న రైతులకు నిధులు మంజూరయ్యాయి. హుజూరాబాద్ మున్సిపాలిటీ కావడంతో రంగాపూర్, పెద్దపాపయ్యపల్లి, రాంపూర్ గ్రామాల్లో భూములకు లక్షల్లో డిమాండ్ ఉంది. ప్రభుత్వం మాత్రం నామమాత్రంగా డబ్బులు చెల్లిస్తోది. నేషనల్ హైవే కింద భూములు కోల్పోయిన రైతుల ఖాతాల్లో 36.74 కోట్ల రూపాయలుజమ చేశాం. రమదారి నిర్మాణంలో 894 మంది రైతులు భూములు కోల్పోతున్నారు. ఇందులో 460 మందికి డబ్బులు చెల్లించాం. మిగితా వారికి కూడా త్వరలోనే చెల్లిస్తాం.

# పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

వైరా, : పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఏవో డా. రాజశేఖర్ గౌడ్ పిలుపునిచ్చారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా ఆయన పాలడుగు గ్రామంలో ఆస్ట్రేలియా దేశస్థుడు డిలాన్, ప్రియాంక దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారిద్దరితో కలిసి మొక్క నాటించారు. ఈసందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఎంపీ సం తోష్ కుమార్ సంకల్పించిన గ్రీన్ ఇండియా ఛాలెం జ్ ఖండాంతరాలు దాటిందన్నారు. ఉమ్మడి జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ఓ ఉద్యమంలా చేపడతామన్నారు. గత ఏడాది జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో జమ్మి మొక్కలు నాటినట్టు గుర్తు చేశారు. డిలాన్, ప్రియాంక మాట్లాడుతూ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ గొప్ప కార్యక్రమమని కితాబు ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలో ఈ కార్య క్రమాన్ని నిర్వహిస్తున్న రాజశేఖర్‌గౌడ్, ఆయన సతీమణి డా. సుజనను అభినం దించారు. కార్యక్రమం లో వనమా శ్రీనివాసరావు, సత్యనారా యణ, రమేష్ బా బు, కేసగాని నరసింహారావు, కృష్ణవాసు, కృష్ణ పా ల్గొన్నారు.



# కతువా కేసులో నిందితుడిపై అభియోగాలు నమోదు




న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్‌లోని కతువాలో 2018లో 8ఏళ్ళ బాలికపై జరిగిన సామూహిక అత్యాచారం, హత్య కేసులోని నిందితుడికి గతేడాది నవంబరుతో మైనారిటీ తీరిందని సుప్రీం కోర్టు ప్రకటించడంతో అతనిపై అభియోగాలు నమోదు చేశారు. శుభమ్ సంగ్రాపై హత్య, అత్యాచారం, కిడ్నాప్, అక్రమంగా నిర్బంధించడంతో సహా వివిధ సెక్షన్ల కింద జమ్మూ కాశ్మీర్ పోలీసుల క్రైం బ్రాంచ్ విభాగం ఛార్జిషీట్ దాఖలు చేసింది. కతువాలోని సెషన్స్ కోర్టులో చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌కు చార్జిషీట్‌ను అందచేశారు. దీనిపై ఈ నెల 24న విచారణ జరగనుంది. పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో విచారణ చేపట్టనున్నారు. చార్జిషీట్ దాఖలు చేయకుండా క్రైం బ్రాంచి అధికారులను కొందరు లాయర్లు అడ్డుకోవడంతో కతువా నుండి పఠాన్‌కోట్‌కు ఈ కేసు విచారణను సుప్రీం కోర్టు 2018 మే 7న బదిలీ చేసింది. రోజువారీ విచారణ జరగాలనిఆదేశించింది. గిరిజన సంచార తెగకుచెందిన చిన్నారినికిడ్నాప్ చేసి నాలుగురోజుల పాటు సామూహికంగా అత్యాచారం చేసి, తర్వాత హతమార్చిన ఘటన 2018లో దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది.


# పారిశుధ్య పనులపై ప్రత్యేక నిఘా



ఆదిలాబాద్: గ్రామాల్లో స్వచ్ఛ సంకల్పం పటిష్టంగా అమలవుతున్నది. అధికారుల పర్యవేక్షణతో పంచాయతీ కార్మికులు ప్రతి రోజూ గ్రామాల్లో పరిసరాలు శుభ్రంగా ఉంచుతున్నారు. సేకరించిన చెత్తాచెదారాన్ని పంచాయతీ ట్రాక్టర్‌లో డంప్‌యార్డుకు తరలిస్తూ స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దు తున్నారు. గతంతో పోలిస్తే ప్రజల భాగస్వామ్యం పెరిగింది. ప్రభుత్వం ప్రతి 1000 మంది జనాభాకు ఒక పారిశుధ్య కార్మికుడిని నియమించి గౌరవ వేతనం పంచాయతీ ద్వారా అంది స్తున్నారు. అధికారులు ఎప్పటికప్పుడు గ్రామాల్లో పర్యటిస్తూ పారిశుధ్య పనులతో పాటు డ్రైనేజీ నిర్మాణాలపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. నిత్యం ఆయా గ్రామాల్లోని సర్పంచ్‌లు వీధుల గుండా తిరుగుతూ పంచాయతీ సిబ్బందితో పరిసరాలు శుభ్రం చేయిస్తున్నారు. పారిశుధ్య సిబ్బంది పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారు. వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోని ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నారు. ఇళ్లల్లోని తడి, పొడి చెత్తను వేర్వేరుగా పంచాయతీ ట్రాక్టర్‌లో వేస్తున్నారు. ఇళ్లల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉంచవద్దని పంచాయతీ కార్యదర్శులు ప్రచారం చేస్తున్నారు. ప్రతి శుక్రవారం గ్రామాల్లో నిర్వహించే స్వచ్ఛ శుక్రవారాల్లో కాకుండా నిత్యం పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. మురుగు కాలువల వెంట బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమలను నివారించి దుర్గంధంను దూరం చేస్తున్నారు. గ్రామాల్లో ప్రధానరోడ్లు గతంలో కంటే మెరుగ్గా ఉన్నాయని బాటసారులు, వాహనదారులు, ప్రయాణికులు చెబుతున్నారు. పారిశుధ్య పనులపై మండల స్థాయి అధికారులు ఎప్పటిప్పుడు పర్యవేక్షిస్తూ గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యం దిశగా కృషి చేస్తున్నారు.ారిశుధ్య సిబ్బంది పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారు. వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోని ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నారుారిశుధ్య సిబ్బంది పేరుకుపోయిన చెత్తాచెదారంతో పాటు మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారు. వ్యాధులు ప్రబలకుండా పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లోని ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నారు.గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పంచాయతీ సిబ్బందితో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. కార్యదర్శులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరిగి కార్మికులు చెత్తసేకరణ చేపట్టడంతో స్వచ్ఛ గ్రామాలుగా మారుతున్నాయి. గ్రామాల్లో చెత్త సేకరణ పక్కాగా అమలవుతుంది. పంచాయతీ కార్మికులు చెత్తను సేకరించి డంప్‌యార్డులో వర్మీ కంపోస్టు ఎరువుల తయారీకి చర్యలు తీసుకుంటున్నాం. ప్రతి రోజూ పరిసరాలను కార్మికులు శుభ్రం చేయడంతో గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామాల్లో శుభ్రత నెలకొంది.

# నిరసనకారుల మద్దతుదారులపై ఇరాన్ ఉక్కుపాదం ..

టెహ్రాన్ : దేశంలో నిరసనలకు మద్దతిచ్చిన వారిపై ఇరాన్ ఉక్కుపాదం మోపుతోంది. ప్రభుత్వం తమలో ఎవరినైనా అరెస్ట్ చేయవచ్చని ఇరాన్ జర్నలిస్టులు బహిరంగంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశంలో నెలకొన్న పరిస్థితిని సోషల్‌మీడియా ద్వారా జర్నలిస్టులు ప్రపంచానికి తెలియజేయడానికి యత్నించడం అక్కడి పాలకులకు ఆగ్రహం కలిగిస్తోంది. దీంతో దేశంలో నిరసనలకు మద్దతు ఇచ్చే వారిని ఇరాన్ ప్రభుత్వం లక్ష్యంగా చేసుకుందని, జర్నలిస్టులను అరెస్ట్ చేయడం, వారి వ్యాసాలను మీడియా నుండి తొలగించడమే కాకుండా, హక్కుల ఉల్లంఘనలను ప్రపంచానికి వెల్లడించిన నిపుణులపై కూడా అణచివేత కొనసాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "2023 జనవరి 1వ తేదీన జర్నలిస్టు మిలాద్ అలవిని అదుపులోకి తీసుకున్నారు. ఎందుకు అని నాకు కూడా తెలియదు" అని మిలాద్ సోదరుడు ట్విటర్‌లో పోస్ట్ చేశారు. డిసెంబర్ 13న భద్రతా అధికారులు తమ అపార్ట్‌మెంట్‌లో సోదాలు చేసి, మిలాద్ ఫోన్ , ల్యాప్‌టాప్‌లను స్వాధీనంచేసుకున్నారని తెలిపారు. గతేడాది సెప్టెంబర్‌లో హిజాబ్ సరిగా ధరించలేదంటూ మోరాలిటీ పోలీసులు అదుపులోకి తీసుకున్న మాహ్సా అమ్ని కస్టడీలో మరణించిడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ఈ నిరసనల్లో పాల్గన్నవారిపై భద్రతా బలగాలు విరుచుకుపడుతున్నాయి. గత సెప్టెంబర్ నుండి ఇప్పటివరకు సుమారు 470 మంది ఆందోళనకారులను




చంపబడ్డారని మానవహక్కుల నిపుణులు వెల్లడించారు. 18వేల మందికి పైగా అరెస్టయ్యారని అంచనా వేస్తున్నారు. ఆ నిరసనల్లో అరెస్టయిన బాధితులు, మరణించిన వారికుటుంబసభ్యుల కథనాలను మిలాద్ అలవి మీడియాలో పోస్టు చేసేవారు. దీంతో ఆయనను ఈ ఏడాది ప్రారంభంలో అదుపులోకి తీసుకుంది. సుమారు 62 మంది జర్నలిస్టులు ప్రస్తుతం జైలులో ఉన్నారని ఇరాన్ మానవ హక్కుల సంస్థ తెలిపింది. టెహ్రాన్ దినపత్రిక షార్గ్‌లో పనిచేస్తున్న మిలాద్ అలవి, సామాజిక వేత్త సయీద్ మదానీలు జైలులో ఉన్నట్లు తెలిపింది.

# ప్రత్యేక నీరు అందేనా?

వనపర్తి :వేసవిలో జిల్లాకు మంచినీటి సమస్య ఎదురవకుండా రూ.300 కోట్లతో చేపట్టిన ప్రత్యేక తాగునీటి పథకం పనులు ఇంకా పూర్తికాలేదు. నిర్దేశించిన రీతిలో అన్నింటినీ పూర్తిచేసి వేసవిలో శుద్ధిచేసిన నీటిని ఇంటింటికీ సరఫరా చేయాలని మంత్రి నిరంజన్‌రెడ్డి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఈనెల 8న జిల్లా కలెక్టరు తేజస్ నందలాల్ పవార్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి గోపాల్‌పేటలో జరుగుతున్న పథకం పనులను పరిశీలించి, నెల రోజుల్లోగా అన్ని పనులూ పూర్తిచేయాలని గట్టిగా చెప్పారు. దీంతో జిల్లాలోని సుమారు 400 ఆవాసాలకు మంచినీటిని సరఫరా చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. అయితే నెల రోజుల్లోగా పనులు పూర్తవుతాయా లేదా అన్నదే సమస్య. అక్కడక్కడా మిగిలిపోయిన పైపులైను పనులను ఇంకా పూర్తిచేయడానికి, నీటిశుద్ధి ప్లాంట్లలో నిర్మాణాలు పూర్తికావడానికి ఇంకా సమయం పట్టే అవకాశం కన్పిస్తోంది. వనపర్తి జిల్లా కేంద్రంతో పాటు గోపాల్‌పేట, పెద్దమందడి, ఖిల్లాగణపురం, ఆత్మకూరు, అమరచింత, రేవల్లి, కొత్తకోట, మదనాపురం తదితర మండలాలకు రామన్‌పాడు జలాశయం నుంచి మంచినీటిని సరఫరా చేస్తున్నారు. రామన్‌పాడు, కానాయపల్లిల్లో ఉన్న ప్లాంట్లలో నీటిని శుద్ధిచేసి, అక్కడి నుంచి గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. అయితే వేసవి కాలంలో జూరాల ప్రాజెక్టులో నీటిమట్టం తగ్గిపోవడం వలన తాగునీటి పథకాలకు నీటి సరఫరా సాధ్యంకావడం లేదు. వేసవిలో ఈ గండం నుంచి గట్టెక్కేందుకు వనపర్తి జిల్లాకు మరో తాగునీటి పథకం అవసరమని భావించిన మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్యమంత్రితో మాట్లాడి, రూ.300 కోట్ల వ్యయమయ్యే



ఈ పథకాన్ని తీసుకొచ్చారు. 2020 అక్టోబరు 12న మంత్రి నిరంజన్‌రెడ్డి పెద్దమందడి మండలం బుగ్గపల్లితండా, గోపాల్‌పేటలో నీటిశుద్ధి ప్లాంట్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. ఈ ప్రత్యేక పథకం ద్వారానే జిల్లాలోని అన్ని ప్రాంతాలకు మంచినీటిని సరఫరా చేయడానికి అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. కొత్తగా చేపట్టిన ఈ పథకానికి శ్రీశైలం ప్రాజెక్టు వెనుక జలాలను ఎల్లూరు జలాశయం నుంచి తీసుకోవాలని నిర్ణయించారు. ఇప్పటికే ఎల్లూరు జలాశయం నుంచి నీటిని 'మిషన్ భగీరథ' పథకం కోసం రేవల్లి మండలం నాగపూరు వరకు తీసుకొచ్చారు. ప్రత్యేక పథకానికి నాగపూరు నుంచి నీటిని తరలించడానికి ప్రత్యేక పైపులైను నిర్మాణం జరుగుతోంది. నాగపూరులో శుద్ధిచేసిన నీటిని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి ప్రాంతాలకు తరలిస్తున్నారు. ముడి జలాన్ని జడ్చర్ల, మహబూబ్‌నగర్‌లకు తరలిస్తున్నారు.


# తల్లీబిడ్డలకు వరం.. జననీ నిరీక్షణ కేంద్రాలు..



ఆదిలాబాద్, : ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మారుమూల ఆదివాసీ గూడేలు, తండాల్లో నివసించే ప్రజలు రవా ణా పరంగా ఇబ్బందులు పడుతున్నారు. వానకాలం లో వాగులు, వంకలు పొంగడంతో రాకపోకలకు అం తరాయం కలుగుతుంది. దీంతో గర్భిణులకు ప్రసవ సమయం వచ్చినప్పుడు ఆస్పత్రులకు చేరుకోలేక తల్లీబిడ్డలు మరణించిన ఘటనలు ఉన్నాయి. ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఉమ్మడి జిల్లాలో నాలుగు చోట్ల ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్, ఆసిఫాబాద్ ఆస్పత్రుల్లో జననీ నిరీక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసింది. వీటిలో గర్భిణుల కోసం ప్రత్యేక బెడ్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. గర్భిణులను ప్రసవ సమయం కంటే పది రోజులు ముందుగానే వైద్య సిబ్బంది 102 వాహనాల్లో ఈ కేంద్రాలకు తరలిస్తారు. వైద్యులు గర్భిణుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడంతోపాటు వారికి పౌష్టికాహారం అందజేస్తారు. ప్రసవం అనంతరం వారికి కేసీఆర్ కిట్, తల్లీబిడ్డలకు అవసరమైన మందులు అందజేసి వాహనాల్లో ఇంటివద్ద దించుతారు. మూడేళ్ల కిందట ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలు మంచి ఫలితాలను ఇవ్వడంతో మరికొన్ని బర్త్ వెయిటింగ్ రూంలు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. మరో 11 పీహెచ్‌సీల్లో బర్త్ వెయింటింగ్ రూంల ఏర్పాటుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలోని నార్నూర్, గుడిహత్నూర్, ఇచ్చోడ, ఝరి, గాదిగూడ, భీంపూర్.. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని వాకిండి, రోంపెల్లి, గిన్నేధరి, కౌటాల, బెజ్జూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బర్త్ వెయింటింగ్ రూంలు ఏర్పాటు చేయనున్నారు. జననీ నిరీక్షణ కేంద్రాల సంఖ్య 15కు చేరనుండడంతో గర్భిణులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోతాయి.

# నిమ్మగ్రాసం పెంపకమే లక్ష్యం

నారాయణపేట: వరికి ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టాలని ప్రభుత్వం సంబంధిత శాఖకు సూచించింది. అందులో భాగంగా పంటల సాగులో ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలతోపాటు సుగంధ ద్రవ్యాల పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించింది. జిల్లా వ్యవసాయశాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో రైతన్నలు జిల్లాలో లాభాదాయకమైన నిమ్మగ్రాసం పంటసాగు చేపట్టేందుకు కృషి చేస్తున్నారు. ప్రత్యామ్నాయ పంటగా నిమ్మగ్రాసం సాగు చేపట్టి ఆర్థికాభివృద్ధి సాధించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. నిమ్మగ్రాసం సాగుకు క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. పంట సాగుకు అర్జీలు పెట్టుకున్న రైతన్నలు తీరా ఆశించిన స్థాయిలో సాగుకు ముందుకు రావడం లేదు. దీంతో జిల్లా రైతులు ప్రత్యామ్నాయ పంటను అంతంతగానే సాగు చేస్తున్నారు. పంటసాగు, ఆదాయంపై విస్తృతమైన అవగాహన కల్పించడం ద్వారా రైతుల్లో చైతన్యం తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నారు. జిల్లాలో 11 మండలాలు, 280 గ్రామ పంచాయతీలతో పాటు 74 ఆవాసా గ్రామాలున్నాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 4.56 లక్షల ఎకరాలు ఉండగా సాగు విస్తీర్ణం 4.40 లక్షలుగా లక్షన్నర మంది రైతన్నలు ఉన్నారు. గతంలో పంట సాగుకు నీటి వనరుల్లేక వర్షాధార పంటలపై ఆధారపడేవారు. దీంతో కంది, పెసర, జొన్న తదితర పంటలను రైతన్నలు ఎక్కువగా సాగు చేసేవారు. రాను రాను సాగునీటి వనరులు మెరుగవుతుండటానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం రైతన్నలకు పెట్టుబడి సాయం అందిస్తుండటంతో సాగుకు యోగ్యంగా లేని భూములను చదును చేసి పంటలసాగు చేపడుతున్నారు. దీంతో సాగు విస్తీర్ణం బాగా పెరుగుతూ వస్తోంది. ప్రభుత్వం సాగులో యంత్ర పరికరాల వినియోగాన్ని ప్రోత్సహిస్తుండంవల్ల జిల్లాలో వరి సాగు విస్తీర్ణం పెరగడంతో నాలుగేళ్లుగా వరి పంట అమ్ముకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో వరిసాగు బదులుగా ప్రత్యామ్నాయ పంటల సాగుకృషి చేయాలని ప్రభుత్వం సూచించింది. జిల్లా ఉన్నతాధికారులు జిల్లాలో



నిమ్మగ్రాసం సాగుకు కృషి చేస్తున్నారు. ప్రణాళిక ఘనం.. సాగు అత్యల్పం : జిల్లాలో వెయ్యి ఎకరాల్లో వరికి ప్రత్యామ్నాయంగా నిమ్మగ్రాసం సాగు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ మేరకు టెండ్రిల్స్ హెర్బల్ సంస్థ సహకారంతో వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో రైతులకు పంట సాగుపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఏడాది కిందట నిమ్మగ్రాసం సాగుకు 77 మంది రైతులు 112 ఎకరాల్లో సాగు చేసుకునేందుకు అర్జీలు పెట్టుకున్నారు. రైతులు చాలా మంది ఎందుకో పంటసాగుకు మాత్రం ముందుకు రాలేకపోయారు. ప్రస్తుతం మరికల్‌లో మూడు ఎకరాలు, ఇబ్రహ్మీపట్నంలో 5 ఎకరాలు, వెంకటాపూర్ రెండున్నర ఎకరాలు, మాద్వారం ఎకరంన్నర, కన్మనూరులో నాలుగు ఎకరాలు, పస్పుల గ్రామంలో రెండు ఎకరాలు కలిపి కేవలం 16 ఎకరాలు మాత్రమే సాగు చేపట్టారు. ఇటీవల మరికల్ మండలం పల్లెగడ్డలో రూ.10లక్షలతో నిమ్మగ్రాసం యూనిట్ నెలకొల్పేందుకు అధికారులు పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. యూనిట్ పనులు పూర్తయితే రైతుల సంఖ్య పెరగడంతోపాటు సాగు ఎకరాలు కూడా గణనీయంగా పెరిగే అవకాశం ఉందని సంబంధిత అధికారులు పేర్కొంటున్నారు.

# ఆగని నిర్మాణాలు.. అక్రమ వసూళ్లు..

మంచిర్యాల:నస్పూర్ పురపాలికలోని 42 సర్వే నంబరులోని ప్రభుత్వ భూమిలో అనధికారిక నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో నిర్మాణాలు పూర్తయ్యాయి. పట్టా భూమి పేరుతో ప్రభుత్వ భూమిని రిజిస్టర్ చేసుకుని, 42 సర్వే నంబరులో నిర్మాణాలు చేపడుతున్నారు. కొందరు ఇది ప్రభుత్వ భూమి అని తెలియక కొనుగోలు చేసి మోసపోతున్నారు. కొన్నతర్వాత తలెత్తే ఇబ్బందులు అధిగమించడానికి పెద్దమొత్తంలో అధికారులకు, దళారులకు ముడుపులు చెల్లించాల్సి వస్తోంది. టీఎన్జీఓలకు కేటాయించిన దాదాపు 30 ఎకరాల భూమిపై 2010 నుంచి వివాదం కొనసాగుతోంది. ఇప్పట్లో టీఎన్జీఓ సొసైటీ కింద భూమి పొందిన లబ్ధిదారుల్లో సగం మంది పేర్లు గల్లంతైనట్లు సమాచారం. టీఎన్జీఓలు కానివారు అనేక మంది ఈ ప్రాంతంలో పాట్లు సొంతం చేసుకోగా, మరికొంత మంది ఇప్పటికే నిర్మాణాలు పూర్తి చేసుకున్నారు. జిల్లా పాలనాధికారి కార్యాలయం 42 సర్వే నంబరులోనే ఉండటంతోపాటు, టీఎన్జీఓలకు కేటాయించిన స్థలం కూడా ఇక్కడే ఉండటంతో ఈ ప్రాంతానికి డిమాండ్ ఏర్పడింది. అసైన్డ్ భూములకు రెక్కలు వచ్చాయి. గతంలో తంగేడు చెట్లతో బీడుబారిన భూమి ఒక్కసారిగా చదునైన ప్రాంతంగా మారింది. గతంలో రైతులకు ప్రభుత్వం కేటాయించిన అసైన్డు భూమిని పట్టించుకోనివారు ఇప్పుడు అది తమదని, ఎప్పటి నుంచో తమ ఆధీనంలో ఉందని ముందుకొస్తున్నారు. మీ భూములు ఇక్కడ లేవని కొందరు, మీ వారసులు నిబంధనలకు విరుద్ధంగా ఎప్పుడో అమ్ముకున్నారని మరి కొందరు వాదిస్తున్నారు. నస్పూర్ పురపాలిక ఆవిర్భవించడానికి కొన్ని నెలల ముందు గ్రామ పంచాయతీ పేరిట పెద్ద మొత్తంలో గృహ నిర్మాణాలకు 42 సర్వే నంబరులో అనుమతులు ఇచ్చారు. వాటిని అడ్డుపెట్టుకుని అప్పట్లోనే నిర్మాణాలు కొందరు చేపట్టగా, మరికొందరు ఇప్పుడిప్పుడే పాత అనుమతుల పేరిట ముందుకొస్తున్నారు. ఈ ప్రాంతంలో నిర్మాణం చేపట్టడానికి అనధికారికంగా నిరభ్యంతర పత్రం ఉద్యోగ సంఘం నాయకులు ఇస్తున్నట్లు సమాచారం. దీనికి రూ. లక్ష చొప్పున వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. నిర్మాణానికి ఎవరూ అడ్డురాకుండా ఇక్కడ సామ్రాజ్యాధిపతిగా వ్యవహరించే వ్యక్తికి రూ. రెండు నుంచి రూ. రెండున్నర లక్షల చొప్పున కప్పం చెల్లిస్తున్నారు. గృహ నిర్మాణం సదరు వ్యక్తికే అప్పగించాలని ఉద్యోగ సంఘం నేతలు బాహాటంగా సమావేశాలు నిర్వహించి చెప్పడం విశేషం. లేదంటే నిర్మాణాలు జరుగవని, అధికారులు అడ్డుకుంటారని ముందుగానే వారు హెచ్చరించడం విశేషం. భవన నిర్మాణానికి చదరపు అడుగుకు ఆయన నిర్ణయించిందే రేటు.. మామూళ్లకు అలవాటు పడిన అధికార యంత్రాంగం ఈ వ్యవహారాన్ని చూసీ చూడనట్లు వ్యవహరిస్తోందనే ఆరోపణలున్నాయి. ఇటీవల 42 సర్వే నంబరులో ఏకంగా 12 బోర్లు వేయడాన్ని గమనించిన స్థానికులు కొందరు తమ భూములను



అక్రమించారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగడంతో.. ప్రత్యర్థి వర్గం అసలు ఇక్కడ వారికి భూమి లేదని, వారి వారసులు గతంలోనే నిబంధనలకు విరుద్ధంగా విక్రయించారని ప్రత్యారోపణలు చేసింది. తెరవెనుక సామ్రాజ్యాధినేత చక్రం తిప్పుతూ బోర్లు వేయడాన్ని అడ్డుకున్న వర్గాన్ని నిలువరించేందుకు మరో వర్గాన్ని ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వ భవనాలు నిర్మించడానికి జిల్లా కేంద్రంలో భూమి కొరత నెలకొన్న నేపథ్యంలో మంచిర్యాల పట్టణానికి అత్యంత అనువుగా ఉండే 42 సర్వే నంబరులోని విలువైన భూమిని ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుంటే ప్రభుత్వ వైద్య కళాశాలకు, కేంద్రీయ విద్యాలయానికి, ఇతర కార్యాలయాలకు వినియోగించుకోవడానికి అవకాశముంటుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# అప్రమత్తంగా లేకుంటే ఆయువు తీరినట్లే..!

## నూర్పిడి యంత్రంపై అవగాహన లేక మృత్యుఒడిలోకి

నిర్మల్:జిల్లాలో శనగ పంట కోతలు మొదలయ్యాయి. ఆ పంట నూర్పిడి చేసే సమయంలో అక్కడ పనిచేస్తున్న కూలీలు అప్రమత్తంగా లేకుంటే ఏదో ఒక వైపు నుంచి యంత్రంలో పడి ప్రాణాలు కోల్పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. జిల్లాలో మూడు రోజుల వ్యవధిలో శనగ నూర్పిడి చేసేటప్పుడు యంత్రం వద్ద నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన కలచి వేస్తోంది. ఉపాధినిచ్చే యంత్రాలు ఊపిరి తీస్తున్నాయి.. మధ్యప్రదేశ్‌లోని శివపూరి జిల్లా కథోరా, మంగోరా పరిసర ప్రాంతాలతోపాటు రాజస్థాన్ నుంచి శనగ సీజన్‌లో నూర్పిడి యంత్రాలతో ఉపాధి నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. కొంత మందికి సొంత యంత్రాలు ఉండగా, మరికొందరు లీజుకు తీసుకుని ఉపాధి పొందుతున్నారు. కూలీలను వెంట తెచ్చుకుని ఉపాధి కల్పిస్తున్నారు. ఈ క్రమంలో ఉపాధికి వచ్చిన వలస కూలీలకు నూర్పిడి యంత్రాలపై అవగాహన లేకపోవడం ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. కొందరు కూలీలు మద్యం మత్తులో ఉండి పనిచేసేటప్పుడు ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనగ నూర్పిడి చేసే సమయంలో సరైన జాగ్రత్తలు పాటించకపోవడంతో శుక్రవారం ముథోల్ మండలం విటోలి గ్రామ శివారులో పంట చేనులో శనగ పంట నూర్పిడి చేస్తుండగా యంత్రంలో పడి 22 ఏళ్ల మనీష్, ఆదివారం రాత్రి తానూరు మండలం కార్బల గ్రామ సమీపంలో అదే మాదిరిగా 26 సంవత్సరాల దినేశ్



అనే యువకుడు మృతి చెందినట్లు తెలుస్తోంది. ఉపాధినిచ్చే యంత్రాలు ఊపిరి తీస్తుండటంతో వలస కూలీల్లో ఆందోళన నెలకొంది. శనగ పంట నూర్పిడి చేసే సమయంలో యంత్రం వద్ద కూలీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నామని భైంసా మండల వ్యవసాయ అధికారి రాంచందర్‌నాయక్ అన్నారు. నూర్పిడి యంత్రం ఆపరేటర్ మినహా ఇతర కూలీలు దగ్గర ఉండరాదు. యంత్రం వద్ద ఉన్న వారు మెడలో రుమాలు, తువాలు వంటి వస్త్రాలు వేసుకోవద్దు. పంట నూర్పిడి చేసే సమయంలో గాలి ఎక్కువగా ఉండటంతో కూలీలు వదులు దస్తులు వేసుకోవద్దు. నూర్పిడి చేసే సమయంలో పంట కాడు అవసరం మేరకు వేస్తూ ఉండాలి. యంత్రం ఆగిన సమయంలో చేతితో కాకుండా కర్ర వినియోగించి కాడును లోనికి పంపించాలి. మద్యం, మత్తు వంటి వాటికి దూరంగా ఉండాలి. యంత్రం వద్ద అతి జాగ్రతంగా ఉంటూ పనులు చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవు.

# మొరం క్వారీలుగా మారుతున్న దళిత రైతుల భూములు

ఆదిలాబాద్ : భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన దళితబస్తీ భూములను అభివృద్ధి పనుల పేరిట అడ్డగోలుగా తవ్వేస్తున్నారు. సామాజిక దృక్పథంతో ప్రభుత్వం అమలు చేస్తున్న దళితబస్తీ పథకం ఆదిలోనే అబాసుపాలవుతోంది. వ్యవసాయ ఆధారిత దళిత కుటుంబాలకు మూడు ఎకరాల చొప్పున సాగుభూమిని అందించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలన్న ప్రభుత్వ లక్ష్యం పూర్తిగా నీరుగారిపోతోంది. భీంపూర్ మండలంలో చేపడుతున్న పిప్పల్‌కోటి రిజర్వాయర్ పనులకు సమీపంలో ఉన్న దళితబస్తీ భూముల నుంచే యథేచ్ఛగా మొరం మట్టిని తరలిస్తున్నారు. అజిల్లాలో 2014 నుంచి 2022 వరకు 1883 దళిత కుటుంబాల కు రూ.208 కోట్ల 27లక్షల నిధులతో 4718.34 ఎకరాల వ్యవసాయ సాగు భూమిని ప్రభుత్వం అందించింది. ఈ భూముల్లో పంటలను సాగు చేసుకునేందుకు రైతులకు పెట్టుబడి సహాయం కింద రూ.8కోట్ల లక్షా 18వేలు ఉచితంగా అందించింది. దళిత బస్తీ పథకం అమలులో జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉందని అధికారులు గొప్పలు చెప్పుకుంటున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం దానికి భిన్నమైన పరిస్థితులే కనిపిస్తున్నాయి.



ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడి రైతుల్లో అవగాహన కరువవుతోంది. ఎంతో సారవంతమైన నల్లరేగడి భూములను మొరం క్వారీలుగా మారుస్తూ బొందల గడ్డలుగా ఆసరాగా చేసుకుంటున్న బడా కాంట్రాక్టర్లు మధ్యవర్తుల ద్వారా దళితబస్తీ భూములకు భేరం పెడుతూ లీజు ఒప్పందం చేసుకుంటున్నారు.

# ఇరుకు గదులు.. పంకాలు కరవు

గద్వాల:రాజోలి మండలంలో 37 కేంద్రాలుంటే నాలుగింటికి మాత్రమే సొంత భవనాలున్నాయి. 22 ఇరుకైన, గాలి వెలుతురు సక్రమంగా రాని అద్దె భవనాలు, రేకుల గుడిసెల్లో నిర్వహణ సాగుతోంది. ప్రతి మండలంలోనూ ఇలాంటి పరిస్థితులే ఉన్నాయి. దీంతో ఉక్కపోతతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 9 గంటలకు వచ్చిన చిన్నారులు 4 గంటలకు ఇంటికి వెళ్లాల్సి ఉంటుంది. భవనాలు ఇరుగ్గా ఉండటం, సొంత భవనాలున్నా పంకాలు(ఫ్యాన్లు) లేకపోవడంతో భోజనం చేసే సమయం, నిద్రించే సమయంలో గాలి రాక అల్లాడుతున్నారు. జిల్లాలో 60 శాతం అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేక ఇరుకైన అద్దె గృహాల్లో నిర్వహిస్తున్నారు. 120 కేంద్రాలకు సొంత భవనాలున్నా 80కిపైగా కేంద్రాలకు విద్యుత్తు సౌకర్యం లేదు. ప్రస్తుతం జిల్లాలో ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతుండటంతో ఉక్కపోత ఎక్కువైంది. ఫలితంగా కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఇబ్బంది పడుతున్నారు. రానున్న రోజుల్లో ఉష్ణోగ్రత 42 డిగ్రీల సెల్సియస్‌కుపైగా పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. జిల్లాలో మూడు ప్రాజెక్టుల పరిధిలో అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సాగుతోంది. చిన్నారులకు పోషకాహారం అందించడంతోపాటు విద్యాబుద్ధులు నేర్పిస్తున్నారు. ఆరోగ్యలక్ష్మీ పథకం పేరుతో గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా కేంద్రాలకు సరైన భవనాలు లేకపోవడం సమస్యగా మారింది.



ఏటా పిల్లలు ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్నా మాతా, శిశు సంక్షేమ శాఖ అధికారులు చర్యలు చేపట్టడం లేదు. కేవలం ఒంటిపూట నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శ ఉంది. సొంత భవనాలున్న వాటికి విద్యుత్తు కనెక్షన్లు ఇచ్చినా దాతల సహకారంతో ఫ్యాన్లు వేయించుకుంటామని కొందరు అంగన్వాడీ టీచర్లు చెబుతున్నారు. ఫ్యాన్లు లేకపోవడంతో మధ్యాహ్న భోజనం వేడిగా ఇస్తుండటంతో ఉక్కపోతతో తినలేకపోతున్నారు. అద్దె భవనాలు కావడంతో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. రానున్న రోజుల్లో ఈ సమస్య మరింత తీవ్రమై కేంద్రాలకు వచ్చే చిన్నారుల సంఖ్య తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కలగానే బహిరంగ వ్యాయామశాల

చొప్పదండి: పురపాలక సంఘం పరిధిలో బహిరంగ వ్యాయామ శాల (ఓపెన్ జిమ్) ఏర్పాటుపై నీలినీడలు కమ్ముకున్నాయి. చొప్పదండిలోని ప్రధాన చౌరస్తాలో దీని ఏర్పాటుకు అంకురార్పణ జరిగినా పనుల ప్రారంభానికి అడ్డుగోడలు తొలగడంలేదు. పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిత్యం యువకులు పలు రకాల క్రీడలతోపాటు వ్యాయామాలు చేస్తుంటారు. రూ.15 లక్షలతో రెండు ఓపెన్ జిమ్ పరికరాలు మంజూరయ్యాయి. ఇది తెలిసి యువకులు ఎంతో సంతోషపడ్డారు. కానీ పరికరాలు వచ్చి నెలలు గడుస్తున్నా ఏర్పాటులో మాత్రం ఇబ్బందులు తప్పడంలేదు.

పాఠశాల క్రీడా మైదానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు పనులు ప్రారంభించగా పక్కనే ఉన్న ఓ సంఘం నాయకులు మైదానంలో తమకు కొంత స్థలం వస్తుందని నిర్మాణాలు చేయకుండా అడ్డుపడ్డారు. నిర్మాణ పనులు కొంత జరగగా వాటిని ధ్వంసం చేశారు. అప్పటి నుంచి స్థానిక యువత, క్రీడాకారులు వివాదాన్ని పరిష్కరించి నిర్మాణాలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు, అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేశారు. అయినా ఎలాంటి ఉపయోగం లేకుండాపోయింది. జిమ్ పరికరాలు పక్కనే ఉన్న పాఠశాల గదిలో పడేయడంతో అవి కాస్తా తుప్పుపట్టే దశకు చేరుకుంటున్నాయి. నిర్మాణ పనులు చేస్తుండగా ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసిన నేరస్థులు ఎవరనేది గుర్తించకపోవడంతో క్రీడాకారులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. క్రీడా మైదానంలో తమకు కొంత స్థలం వస్తుందని ఓ సంఘం నాయకులు పనులు జరగకుండా అడ్డుపడుతున్నారు.

# దారి పొడవునా శునకాలు

మంచిర్యాల : ఇటీవల హైదరాబాద్‌లో వీధి కుక్కలు నాలుగేళ్ల చిన్నారిపై విక్షణరహితంగా దాడిచేయగా మృతిచెందిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం తగిన చర్యలకు ఆదేశాలు ఇచ్చింది. కాని అమలులో జాప్యం కనిపిస్తోంది. గడిచిన వారం రోజుల్లో జిల్లాలో శునకాల దాడుల్లో పదుల సంఖ్యలో గాయాలపాలయ్యారు. నిత్యం ఒకరిద్దరు చికిత్సకు పెద్దాసుపత్రి బాటపడుతూనే ఉన్నారు. శునకాల దాడుల్లో మందమర్రిలో 17 మంది గాయపడ్డారు. వయసుతో సంబంధం లేదు.. ఇంటి నుంచి బయట అడుగు పెట్టాలంటే వణికిపోతున్నారు. ఏ దిక్కున.. ఏ జంతువు వచ్చి దాడి చేస్తుందో అని ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా కుక్కలతో జిల్లాప్రజలు భయపడిపోతున్నారు. దారుల్లో వాటిని దాటుకుని వెళ్లాలంటే అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని పోవాల్సిందే. ఇక చిన్నారుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఒంటరిగా పక్కింటికి కూడా పంపలేకపోతున్నారు. ఏ కాలనీల్లో చూసినా గుంపులుగా కుక్కలు కనిపిస్తున్నాయి. వీటి నివారణ, నియంత్రణకు ఎటువంటి ప్రయత్నాలు చేయడం లేదు. కొంతమంది అధికారులు చొరవ చూపుతున్నా వారికి జంతుప్రేమికుల బెడద పట్టుకుంటోంది. జంతువులపై ప్రేమ ఉండటం మంచిదే కానీ మనుషుల ప్రాణాలు తీసే వరకు వచ్చినా వాటిపైనే మమకారం చూపడం మాత్రం కాస్త ఇబ్బందికరంగా మారిందని పలువురు మండిపడుతున్నారు. ఓ వైపు కుక్కలు దాడులు చేస్తున్నాయని పురపాలికలు, పంచాయతీల్లో ఫిర్యాదులు చేస్తున్నారు. సంబంధిత సిబ్బంది సైతం స్పందించి నివారణ చర్యలకు పాల్పడుతున్నారు. ఆ తర్వాత జంతుప్రేమికులు పెడుతున్న కేసులతో యాతన పడుతున్నారు. దీంతో ఆయా శాఖల ఉద్యోగులు ప్రజల మేలు కోరుకోవాలా..? కేసుల బెడదకు భయపడాలా..? అని నలిగిపోతున్నారు. స్పందిస్తే ప్రేమికుల కోపానికి,



లేకపోతే ప్రజల శాపాలకు బలైపోతున్నామంటూ ఓ అధికారి పేర్కొనడం గమనర్హం. ఇటీవల ఓ పురపాలిక అధికారిని జంతుప్రేమికుడు చరవాణి ద్వారా బెదిరించినట్లు సమాచారం. శునకాల దాడులు నిత్యం పెరుగుతుండటంతో చికిత్సకు కావాల్సిన మందులన్నీ అందుబాటులో ఉన్నాయని వైద్యారోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు. ఆయా జంతువుల దాడుల్లో గాయపడినవారికి రెండురకాల వ్యాక్సిన్లు(ఏఆర్‌వీ, ఇమ్యునోగ్లోబిన్) అవసరం. పీహెచ్‌సీల్లో మాత్రం ఏఆర్‌వీ మాత్రమే ఉంటోంది. దీంతో గాయాలు తీవ్రంగా ఉంటే తప్పనిసరిగా పెద్దాసుపత్రికి రావాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలో సరిపడా వ్యాక్సిన్లు ఉన్నా అన్నిచోట్ల అందుబాటులో ఉండటం లేదు. జిల్లా కేంద్రంలోని ఎనిమల్ కేర్ సెంటర్ భవనం ఇంకా అందుబాటులోకి రాలేదు. జిల్లా కేంద్రంలో ఎనిమల్ కేర్ సెంటర్ భవన నిర్మాణం దాదాపు పూర్తి అయింది. రూ.30 లక్షలతో చేపట్టగా నిధులు సరిపోకపోవడంతో మరో రూ.5 లక్షలు కేటాయించి అవసరమైన మరిన్ని పనులు చేపడుతున్నాం. పక్షం రోజుల్లో ఈ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకొస్తాం. కుక్కల నియంత్రణకు చర్యలు చేపడతాం.

# శనగ రైతులకు ఊరట



ఆదిలాబాద్ :పంట చేతికి వస్తున్న తరుణంలో మద్దతు ధర కంటే ప్రైవేట్‌లో ధర తక్కువగా ఉంది. ఫిబ్రవరి 28న "ప్రారంభానికి ముందే పడిగాపులు" కథనానికి జిల్లా మార్కెటింగ్ అధికారులు స్పం దించారు. జిల్లా మార్కెటింగ్ అధికారి శ్రీనివాస్, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ గౌరీ నాగేశ్వర్‌తో మాట్లాడారు. వారికి టోకెన్లు ఇచ్చి సరకు నిల్వ ఉంచే వెసులుబాటు కల్పించడమే కాకుండా ఈ నెల మూడో తేదీ నుంచి కొనుగోళ్లు చేయడానికి అధికారులు నిర్ణయించారు. రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు గ్రామాల వారీగా షెడ్యూలు రూపొందించి, అదే రోజున రైతులు సరకును మార్కెట్‌కు తీసుకొచ్చే విధంగా కార్యాచరణ రూపొందించారు. జిల్లాలో శనగ ఈ ఏడాది 1.06 లక్షల ఎకరాల్లో పండించారు. వాతావరణం అనుకూలంగా ఉండటంతో ఆశించిన దిగుబడులు వచ్చాయనే ఆనందంలో ఉన్న రైతులు మార్కెట్‌లో ధర లేక ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా మార్కెట్‌లో లభించని పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.5,335 ఉండగా, బహిరంగ విపణిలో క్వింటాలు ధర రూ.4,700 లోపు ఉంది. పంట చేతికి వస్తున్న సమయంలో ధర తగ్గిపోవడం రైతులను కలవరపరుస్తోంది. గతేడాది మద్దతు ధర కంటే ప్రైవేటులో తక్కువ ధర ఉండటంతో జిల్లా మొత్తంలో 3 లక్షల క్వింటాళ్ల శనగను కొనుగోలు చేశారు. ఈ సీజన్‌లో కూడా అదే పరిస్థితి ఉండటంతో గతేడాది మాదిరిగానే రైతులకు మద్దతు ధర కల్పించేందుకు వీలుగా సహకార సంఘాల ద్వారా మార్క్‌ఫెడ్ కొనుగోలు చేస్తోంది. ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్ మార్కెట్‌తో పాటు జైనథ్, ఇచ్చోడ, బోథ్, బేల, నార్నూర్, ఇంద్రవెల్లి, తాంసి తదితర ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఆదేశాలు జారీ అయ్యాయి. మూడో తేదీన ఆదిలాబాద్, జైనథ్, బేలలో కేంద్రాలను ప్రారంభిస్తారు. పంట రాకను బట్టి మిగిలిన కేంద్రాలను ప్రారంభించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. ధర తగ్గుతున్న సమయంలో ప్రభుత్వం మద్దతు ధరతో కొనుగోలు చేయడం రైతులకు ఊరట నిచ్చింది. శనగ పంటను మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేశాం. ఈ నెల మూడో తేదీ నుంచి ఆదిలాబాద్, జైనథ్, బేల కేంద్రాలను ప్రారంభిస్తున్నాం. గ్రామాల వారీగా కొనుగోలు రూపొందించారు. ఆయా తేదీల్లోనే రైతులు సరకును తీసుకురావాలి. పంట సమగ్ర సర్వేలో నమోదు చేసుకున్న రైతుల నుంచి మాత్రమే కొనుగోలు చేస్తారు. మార్కెట్లో వచ్చే దిగుబడుల ఆధారంగా మిగిలిన కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తాం. ఎకరానికి 6.23 క్వింటాళ్ల పరిమితితో ఆన్‌లైన్‌లో ఎన్ని ఎకరాలు నమోదు చేసి ఉంటే, అంత మొత్తాన్ని రైతుల నుంచి కొనుగోలు చేస్తారు

# పారిశుద్ధ్య కార్మికులకు ఉద్వాసన

నాయుడుపేట : నాయుడుపేట పురలిపాక సంఘంలో 52 వేల జనాభా, కుటుంబాలు 12,659 ఉండగా ఏటా రూ.7.76 కోట్ల వరకు ఆదాయం ఉంటోంది. ఇక్కడ పబ్లిక్ వర్క్స్, నాన్ పబ్లిక్ వర్క్స్ విభాగాల్లో ప్రభుత్వ, అప్కోస్ తరఫున 270 మంది కార్మికులు పనిచేస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో రూ.12 వేల జీతంతో పనిచేస్తున్నవారు ఎక్కువమంది ఉన్నారు. వీరిలో 57 మందిని నుంచి తొలగించాలని నిర్ణయించారు. ఈ చర్చలు ఎప్పటి నుంచో నడుస్తుండగా పురపాలక కమిషనర్ ఎట్టకేలకు వారిని పిలిచి పక్కన ఉండాలని చెప్పేశారు. తొలగించిన వారిలో ఎక్కువమంది పూట గడవనివారే ఉన్నారు. ఇక్కడ పనిచేస్తున్న ఓమహిళ భర్త చనిపోయి ముగ్గురు పిల్లలను పోషిస్తోంది. ఇలాంటి వారంతా మనోవేదనలో ఉన్నారు. గతంలో వారు చెప్పారని, వీరు చెప్పారని నిబంధనలకు విరుద్ధంగా కార్మికులను చేర్చుకున్నారు. ఆ సమయంలో పెద్దఎత్తున చేతులు మారినట్లు సమాచారం కాగా వారంతా ప్రస్తుతం లబోదిబోమంటున్నారు. ఆ సమయంలో కార్మికుల నుంచి రూ.20 వేల నుంచి రూ.30 వేల వరకు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు కొందరు అధికారులు వత్తాసు పలుకుతున్నారు. పట్టణాల్లో జగనన్న స్వచ్ఛ సంకల్పం పేరిట రోజువారీ చెత్తను తొలగించడం కోసం పారిశుద్ధ్య కార్మికులు ఎంతో శ్రమిస్తున్నారు.



ఇంటింటి నుంచి చెత్తను సేకరించడంతోపాటు వీధులు శుభ్రం చేయడం, కాలువల్లోని వ్యర్థాలు తొలగించడం చేస్తున్నారు. ఉన్నవారిని తొలగిస్తే స్వచ్ఛ సంకల్పానికి తూట్లు పడ్డట్లేనని కార్మికులు పేర్కొంటున్నారు. పట్టణంలోని 25 వార్డుల్లో నీటి సరఫరా.. వీధి దీపాల నిర్వహణ, రెవెన్యూ వసూళ్లపై ప్రభావం పడుతుందని చెబుతున్నారు. కార్మికులను తొలగించడం తగదు. కొవిడ్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రాణాలు సైతం లెక్కచేయక సేవలందించారు. అటువంటి వారిని ఉన్నట్లుండి తొలగించడం ఏమిటి? కార్మికులతో కలిసి ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతున్నాం.

# ఎత్తిపోతల చిక్కుముడి వీడేనా..?



సీతానగరం:గోదావరి నుంచి 3,500 క్యూసెక్కుల నీటిని మోటార్లతో ఎత్తిపోసి పోలవరం ఎడమ ప్రధాన కాలువ ద్వారా 2.15 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించాలనే లక్ష్యంగా ఈ పథకాన్ని ఏర్పాటు చేశారు. పోలవరం ప్రాజెక్టు దిగువన సుమారుగా రూ.1,780 కోట్లు వెచ్చించి పూర్తి చేశారు. తొలి ఏడాది నీటిని సరఫరా చేయగా, 2019 నుంచి న్యాయపరమైన చిక్కుల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఎత్తిపోతల నిర్మాణంలో పర్యావరణ ఉల్లంఘన జరిగిందంటూ కొంతమంది జాతీయ హరిత ట్రైబ్యునల్(ఎన్‌జీటీ)లో వ్యాజ్యం దాఖలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.2.48 కోట్లు పరిహారం చెల్లించాలని ఎన్జీటీ నియమించిన నిపుణుల కమిటీ నివేదికలు ఇచ్చింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టుకు వెళ్లింది. పోలవరం ప్రాజెక్టు అనుసంధానంలో భాగంగానే ఎడమ ప్రధానకాలువల ద్వారా ఎత్తిపోతల నుంచి సాగునీటిని సరఫరా చేస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకొచ్చింది. ఈ కేసును గతేడాది విచారించిన సుప్రీం కోర్టు రూ.2.48 కోట్లు పరిహారాన్ని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (ఏపీ పీసీబీ) ఖాతాలో జమచేయాలని ఆదేశించింది. నెలలు గడుస్తున్నా పరిహారం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు రెండు వారాల్లోనే పరిహారం చెల్లించాలని ఆదేశించడంతో ఇప్పుడు ఏం జరగనుందనే దానిపై చర్చ సాగుతోంది. అందని నీరు: పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధానకాలువ మౌలిక వసతులను ఉపయోగించుకుని ఏలేరు జలాశయం కింద పిఠాపురం బ్రాంచి కెనాల్ శివారు ఆయకట్టు భూములకు ఏటా సుమారు 30 టీఎంసీల నీటిని సరఫరా చేసేలా ఈ ఎత్తిపోతల ఏర్పాటు చేశారు. మూడేళ్లుగా నీటి సరఫరా నిలిచిపోవడంతో వర్షాధారంపైనే ఏలేరు జలాశయాన్ని నింపుతున్నారు. జలాశయానికి పూర్తిస్థాయిలో నీరు అందక శివారు ఆయకట్టు భూములు బీడుగా మారుతున్నాయని రైతులు వాపోతున్నారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల నిర్మాణ పనులకు 2016లో భూములిచ్చిన వందమంది రైతులకు రూ.20 కోట్లకు పైబడి పరిహారం అందాల్సి ఉంది.

# ఓపీకే పరిమితం.. ఐపీ సేవలు ఎప్పుడో?

మంచిర్యాల :పజాప్రతినిధులు, అధికారులు చేసిన తప్పునకు గర్భిణులు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. పట్టణానికి దూరంగా నదికి దగ్గరగా ఏర్పాటు చేసిన మాతా, శిశు ఆరోగ్య కేంద్రంతో ప్రయోజనాలు కలగడం పక్కనపెడితే ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. వరదలు ముంచెత్తడం, కేంద్రం మొదటి అంతస్తు పూర్తిగా మునగడంతో మొదలైన అంతరాయం ఇంకా కొనసాగుతూనే ఉంది. కేంద్రాన్ని ఎంత శుభ్రం చేసినా బురద మరకలు పోవడం లేదు. పూర్తిస్థాయి సేవలకు సిద్ధం కావడం లేదు. ఇటీవల అధికారుల ఒత్తిడి మేరకు ఓపీ(ఔట్ పేషంట్) సేవలు హడావుడిగా ప్రారంభించి ఉపశమనం పొందినా.. ఇక్కడికి వచ్చే బాధితులు మాత్రం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఓపీకి గోదావరిరోడ్‌కు, ఐపీ(ఇన్ పేషంట్)గా చేరాలంటే జీజీహెచ్‌కు వెళ్లాల్సిన దుస్థితి వచ్చింది. ఒకే రకమైన చికిత్సకు ఇలా రెండుచోట్లకు వెళ్లాల్సిన పరిస్థితి రావడంతో గర్భిణులు నీరసించిపోతున్నారు. సంబంధిత కుటుంబసభ్యులు ఇక్కడి తీరుపై మండిపడుతున్నారు. వరదలతో పూర్తిగా మునిగిన మాతా, శిశు ఆరోగ్య కేంద్రానికి కాస్త మరమ్మతులు చేసి తిరిగి గతనెల సేవలు ప్రారంభించారు. పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తే ఎలాంటి సమస్య లేదు. కాని కేవలం ఓపీ విభాగాన్ని మాత్రమే వినియోగంలోకి తీసుకురావడంతోనే ఇబ్బంది మొదలైంది. గర్భిణులు తొలుత ఐబీలోని జీజీహెచ్‌కు రావడం, ఇక్కడ కాదని తెలుసుకుని ఎంసీహెచ్‌కు వెళ్లడం, రక్తపరీక్షలు, ప్రసవానికి మళ్లీ జీజీహెచ్‌కే పంపించడంతో అవస్థలు పడాల్సివస్తుంది. ఓ వైపు ప్రసవ వేదన, మరోవైపు తిరగలేక యాతన పడుతున్నారు. ఓపీ విభాగాల్లోని ఇంకా కొన్ని గదుల్లో పైపైనే శుభ్రత కనిపిస్తోంది. శస్త్రచికిత్స గదులు పూర్తిగా



వరదల్లో మునగడంతో వినియోగంలోకి తీసుకొచ్చేందుకు కష్టంగా మారింది. శుభ్రం చేయడంతో పాటు ఫ్యుమికేషన్ చేస్తున్నారు. పలుమార్లు నమూనాలు సేకరించి పరీక్షలు పంపించినా ఫలితం లేకుండా పోతుంది. చికిత్సలు చేస్తే ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశంతేలుతోంది. దీంతో పర్యవేక్షకులు అయోమయంలో పడిపోయారు. ఓపీ సేవలకే పరిమితం చేయడంతో గర్భిణులు అవస్థలు పడుతున్నారు. ఆసుపత్రి మొదటి అంతస్తు పూర్తిగా మునడగం, దాదాపు రెండు రోజుల పాటు నీటిలో ఉండటంతో బురద మరకలు రంగుల మాదిరిగా కనిపిస్తున్నాయి. సిబ్బంది శుభ్రం చేసినా కొన్నిచోట్ల ఆ గుర్తులు పోవడం లేదు. పర్యవేక్షకులు కేవలం శస్త్రచికిత్స గదులపైనే దృష్టిపెట్టి మిగితా ప్రాంతాలను పట్టించుకోవడంలేదు. అధికారులు మరమ్మతులకు సుమారు రూ.15 లక్షలు కేటాయించిన విషయం తెలిసిందే. మరిన్ని నిధులతో మొదటి అంతస్తు వరకు మరింత శుభ్రం చేయించడంతో పాటు నూతనంగా రంగులు వేస్తేనే ప్రయోజనం చేకూరే అవకాశం కనిపిస్తోంది.

# హంద్రీనీవా పనులకు గ్రహణం



మడకశిర :హిందూపురం, మడకశిర నియోజకవర్గాల్లోని అన్ని చెరువులకు నీరందించి వేల ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందించేందుకు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హంద్రీ నీవా పథకం మూడేళ్లుగా నత్తనడకన సాగుతోంది. గత ప్రభుత్వ హయాంలో కాలువ తవ్వకాలు, లిఫ్టుల నిర్మాణం వేగంగా చేపట్టారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటివైపు కన్నెత్తి చూడలేదు. రొళ్ల, అగళి మండలాల్లో కనీసం కాలువల నిర్మాణం సక్రమంగా చేపట్టకపోవడంతో రైతులు కృష్ణా జలాలపై ఆశలు వదులుకున్నారు. హంద్రీ నీవా కాలువ చివరి భాగమైన మడకశిర నియోజకవర్గానికి కృష్ణా జలాలు అందించేందుకు బైపాస్ కెనాల్ నిర్మించేందుకు ప్రభుత్వం ఏడాది కిందట రూ.214 కోట్లు మంజూరు చేసింది. ఈ కెనాల్ పూర్తి చేస్తే 50 కిలో మీటర్లు దూరం తగ్గి నేరుగా మడకశిర చెరువులకు నీరు చేరుతాయి. ప్రస్తుతం పెనుకొండ, సోమందేపల్లి, లేపాక్షి, దేమకేతేపల్లి, హిందూపురం, పరిగి మీదుగా 155 కి. మీ. ప్రయాణించి చివరి భాగం మడకశిరకు నీరు ప్రవహిస్తుంది. పెనుకొండ మండలం అడదాకులపల్లి 41వ కి.మీ.నుంచి మడకశిర మండలం సి.కొడిగేపల్లి వద్ద 37 కి.మీ. బైపాస్ కెనాల్ ఏర్పాటు చేయాల్సి ఉంది. అయిదు మండలాల పరిధిలో 125 చెరువులకు గాను కేవలం మడకశిర మండలంలోని సి.కొడిగేపల్లి, కల్లుమర్రి, మడకశిర, గౌడనహల్లి, ఛత్రం, ఆర్.అనంతపురం, దయ్యాలపల్లి, హరేసముద్రం, మణూరు చెరువులకు మాత్రమే నీరు ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో మడకశిర వరకు నీరు అందించగా ఈ ప్రభుత్వంలో మూడేళ్లయినా ఇదే చెరువు వరకే పరిమితమైంది. మిగిలిన నాలుగు మండలాలకు నీరు అందించకపోవడంతో కాలువల్లో పిచ్చి చెట్లు మొలిచి రూపు కోల్పోతున్నాయి. బైపాస్ కెనాల్ ద్వారా అయినా అన్ని చెరువులకు నీరు అందుతాయని రైతులు భావించగా ఇంత వరకు కనీసం కెనాల్ నిర్మాణానికి భూసేకరణ జరగలేదు. హిందూపురం నియోజకవర్గం చిలమత్తూరులో చెరువులకు నీరు అందించేందుకు ఏర్పాటు చేయాలనుకున్న చిలమత్తూరు బ్రాంచ్ కెనాల్ కలగా మిగిలింది. చిలమత్తూరులో గ్రావిటి కింద కాలువల ద్వారా కృర్లకుట, దేమకేతేపల్లి చెరువులకు మాత్రమే నీరు చేరుతున్నాయి. మిగిలిన 74 చెరువులకు నీరందాలంటే బ్రాంచి కెనాల్ తప్పనిసరి. లిఫ్ట్ ఏర్పాటు చేసి కాలువ ద్వారా నీరందించేందుకు బ్రాంచి కెనాల్ ఏర్పాటు చేసేందుకు సర్వే జరిగినా ఇంత వరకు పనులు ప్రారంభించలేదు. ఎత్తు ప్రాంతాల్లో ఉన్న తూమకుంట, సంతేబిదనూరు, గోళ్లాపురం, చలివెందుల, మీనకుంటపల్లి చెరువులకు నీరందడం లేదు. ఈ నియోజకవర్గంలో మొత్తం 136 చెరువులు ఉన్నాయి. వీటిలో లేపాక్షి మండలంలో 27, హిందూపురం మండలంలో అయిదు చెరువులకు నీరు అందడం లేదు. మడకశిర బైపాస్ కెనాల్‌కు సంబంధించి టెండర్ పూర్తయ్యింది. హైదరాబాద్‌కు చెందిన ఆర్‌ఆర్ కన్‌స్ట్రక్షన్ వారికి అప్పగించారు. పరిశీలన పూర్తి కాగానే భూసేకరణ పనులు పూర్తి చేసి ఏప్రిల్ మొదటి వారంలో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

# పైసలిచ్చినా నకిలీ పట్టానే

చిత్తూరు:కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో ని వైఎస్ఆర్, ఇందిరమ్మ కాలనీల్లో రెవెన్యూ సిబ్బంది కొందరు మాయాజాలం ప్రదర్శిస్తున్నారు.. అర్హులైన పేదలకు ఉచితంగా ఇవ్వాల్సిన పట్టాలకు ఓ రేటును నిర్ణయించి సొమ్ము చేసుకుంటున్నారు.. ఇందులో కొన్ని నకిలీ పట్టాలు ఉండటం, ఆ తర్వాత వాస్తవ యజమానులు అక్కడకు వచ్చి ఆ స్థలం తమదని చెబుతుండటంతో పేదలు నిలు వునా మోసపోతున్నారు. ఇచ్చిన డబ్బు వెనక్కు రాక, సొంతింటి కల నెరవేరక నరకం అనుభవిస్తున్నారు. నగరంలో ప్రస్తుతం ఇంటి పట్టాలకు డిమాండ్ పెరిగింది. గతంలో వైఎస్ఆర్, ఇందిరమ్మ కాలనీల్లో స్థలాలు ఇచ్చినా అప్పుడు ఈ ప్రాంతం నగరానికి దూరంగా ఉండటంతో పట్టాలు మాత్రం తీసుకున్నారు. ఇల్లు కట్టుకోవడానికి ఆసక్తి చూపలేదు. కొన్నేళ్లుగా నగర పరిధి పెరుగుతుండటం, ప్రభుత్వ కార్యాలయాలు సమీపంలో ఉండటంతో కొందరు నిర్మాణాల వైపు కదులుతున్నారు. ఏళ్ల క్రితం పట్టాలు పొందిన పలువురు వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడటం, ఆ ప్రాంతం గురించి ఆలోచించకపోవడంతో స్థలాలు ఖాళీగా ఉన్నాయి. ఓ వీఆర్వో దీన్నే అవకాశంగా తీసుకుని పట్టాలు ఇస్తామంటూ మధ్యవర్తులను నియమించుకున్నారు. వేరే ప్రాంతానికి చెందిన వీఆర్వోతో మంత్రాంగం నడిపి పట్టాకు రూ.50వేలు–రూ.1.50 లక్షలు వసూలు చేస్తున్నారు. వైఎస్ఆర్, ఇందిరమ్మ కాలనీల్లో



ప్రభుత్వం మౌలిక వసతులు కల్పిస్తోందని.. రానున్న రోజుల్లో స్థలాలకు భారీ డిమాండ్ ఉందని సదరు వీఆర్వో మధ్యవర్తుల ద్వారా పేదలను మభ్యపెడుతున్నారు.గతంలోని పట్టాలను రద్దు చేసినందున పాత లబ్ధిదారులు ఇక్కడకు రారని.. మీరే ఇల్లు కట్టుకోవచ్చంటూ నకిలీ పట్టాలు అంటగడుతున్నారు. వారు నిర్మాణాలు ప్రారంభించిన తర్వాత వాస్తవ యజమానులు వస్తున్నారు. చెల్లించిన డబ్బు ఇవ్వాలని మధ్య వర్తులను అడిగితే రేపుమాపంటూ తప్పించుకు తిరుగుతున్నారు. మండ లస్థాయి అధికారుల దృష్టికి ఈ వ్యవహారాన్ని తీసుకెళ్లినా చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు.

# నాణ్యత లేని విత్తనాలతో నిలువునా నష్టం



గురజాల: గురజాల మండలం పులిపాడు గ్రామానికి చెందిన పరిమి శ్రీనివాసరావు 15 ఎకరాలలో బీటీ పత్తి విత్తనాలను సాగు చేశారు. ఎకరానికి క్వింటాన్నర వరకు మాత్రమే దిగుబడి వచ్చింది. రూ.15 లక్షల మేర నష్టపోయారు. ఫిర్యాదులు చేస్తున్నా ప్రయోజనం మాత్రం లేదు. గురజాలకు చెందిన ముప్పా వీరాంజనేయులు 4 ఎకరాలలో పత్తి విత్తనాలను సాగు చేశారు. నకిలీలతో రూ. రెండు లక్షలకుపైగా నష్టపోయినా ఇంతవరకు ఒక్క రూపాయి కూడా పరిహారం అందలేదు. ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం మాత్రం శూన్యంగా ఉంది. అధికారులు నివేదిక ఇచ్చినా నష్టపరిహారానికి సంబంధించి ఎటువంటి చర్యలు లేవు. గురజాల మండలం పులిపాడుకు చెందిన తోట రామారావు 10 ఎకరాలలో నకిలీ పత్తి విత్తనాలను సాగు చేశారు. నష్టపరిహారం కోరుతూ నాలుగు నెలలుగా అధికారులు చుట్టూ తిరిగిన నేపథ్యంలో శాస్త్రవేత్తలు రంగ ప్రవేశం చేశారు. నాణ్యత లేని విత్తనాల నివేదికను సైతం జిల్లా వ్యవసాయాధికారులకు అందజేశారు. ఇప్పటికీ రూపాయి కూడా రాలేదు. ఈ విత్తనాలను కొనుగోలు చేసి పంటకు పెట్టిన పెట్టుబడులు నష్టపోవడం, వ్యవసాయ సంవత్సరం కోల్పోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రముఖ కంపెనీకి చెందిన పత్తి విత్తనాలను సాగు చేసి నష్టపోయిన రైతాంగానికి పరిహారం అందడం లేదు. నివేదికలను జనవరి 30న పల్నాడు జిల్లా వ్యవసాయాధికారులకు అందజేసినా ఫలితం మాత్రం కనిపించడం లేదు. ప్రతి సోమవారం జరిగే స్పందనలో ఈ విషయంపై పలుమార్లు పులిపాడు, గోగులపాడు గ్రామాలకు చెందిన రైతులు ఫిర్యాదులు సైతం చేశారు. అయినా అధికార బృందం మాత్రం మీనమేషాలు లెక్కిస్తోంది. పల్నాడు ప్రాంతంలోని గురజాల, పులిపాడు, గంగవరం, దైద, పల్లెగుంత గ్రామాల పరిధిలో గత ఏడాది జూన్, జులై మాసాలలో ఓ కంపెనీకి చెందిన విత్తనాలను కొనుగోలు చేసి నాటారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**